

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

అక్షర
# రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | బుధవారం | 21.01.2026 | సంపుటి : 2 | సంచిక :345 | పేజీలు : 8 | వెల : 2/-
MEDCHAL-MALKAJGIRI  Wednesday  21.01.2026  volume : 2  Issue : 345  Pages : 8  Cost : 2/-



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575




# సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం

## సిట్టు.. లట్టు.. పొట్టుకు మేము భయపడం

**ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు**

**సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర**

**దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

హైదరాబాద్, జనవరి 20 : కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయపడమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో

-మిగతా 2 లో..

## భారత్ ఫ్యూచర్ సిటీ

# ఇక ప్రపంచ స్థాయి నగరం

### ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు



**ఇప్పటికే మరుబెని, సెమ్ కార్ప్‌ల భాగస్వామ్యం**

**యూఏఈ మంత్రికి వివరించిన సీఎం రేవంత్‌రెడ్డి.. కలిసి పనిచేస్తామన్న అల్‌మార్రీ**

**పలు సంస్థల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి భేటీ**

**యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీపై సౌదీ సంస్థ ఆసక్తి**

**ఏఐ రంగంలో తెలంగాణతో రాయల్ ఫిలిప్స్ భాగస్వామ్యం**

**వివిధ రంగాల్లో కలిసి పనిచేసేందుకు గూగుల్ సంసిద్ధత**

హైదరాబాద్, జనవరి 20 : భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూఏఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వేదిక -2026 సదస్సులో భాగంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో యూఏఈ మంత్రి మంగళవారం భేటీ అయ్యారు. 'తెలంగాణ

-మిగతా 2 లో..



## బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్

**హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ**

**సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం**

**నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం**

న్యూఢిల్లీ, జనవరి 20 : భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణ

-మిగతా 2 లో..

## తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదు

**చలాన్ల వసూళ్ల కోసం వాహనదారులను వేధించవద్దు**

**స్వచ్ఛందంగా చెల్లిస్తేనే వసూలు చేయాలి.. లేకపోతే నోటీసులు ఇవ్వాలి**

**ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్, జనవరి 20 : చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల

-మిగతా 2 లో..






## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

9లక్షల కోట్లు ఆవిరి

07

## రోడ్లు, నీళ్లు చంపేస్తుంటే.. ఎవరు జవాబుదారీ?

**నోయిడా టెకీ మరణంపై రాహుల్ గాంధీ**



ఉత్తర్‌ప్రదేశ్ నోయిడాలో నీటిగుంతలో పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి యువరాజ్ మెహతా మరణించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్ల క్ష్యంతోనే ఆ ఘటన చోటుచేసుకుందని ఆరోపించారు.

06

## మేడారం జాతరకు స్పెషల్ బస్సులు

**మహిళలకు ఉచిత ప్రయాణం యథాతథం**

**51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు**

హైదరాబాద్, జనవరి 20 : మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ

-మిగతా 2 లో..



## చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు



**చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు**

**కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్**

కామారెడ్డి, జనవరి 20 : ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు. సిట్

-మిగతా 2 లో..



## సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా

**దానిని ఎటిఎంలా వాడుకున్న రెండు పార్టీలు**

**నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు**

**ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ చేయించాలి**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్**

న్యూఢిల్లీ, జనవరి 20 : సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది సమాన పాత్ర ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో

-మిగతా 2 లో..



### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 156 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 183 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 265 (కిలో) |
| స్కిన్ లెస్ | 302 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹72




## పర్యావరణ ప్రేమికులకు శుభవార్త

**తెలంగాణకు మరో 6 అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం**

హైదరాబాద్: ప్రకృతి, పర్యావరణ ప్రేమికులకు శుభవార్త. తెలంగాణకు మరో 6 కొత్త అర్బన్ ఫారెస్ట్‌లు ఏర్పాటు

## ఐదు నిముషాల ఆలస్యానికి బోర్డు ఆమోదం



హైదరాబాద్, జనవరి 20 : ఇంటర్ వార్షిక పరీక్షలకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నది. ఇదే నిబంధన నిరుడు అమలుకాగా, ఈసారి అమలు చేయనున్నారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరుగనున్నాయి. 9లక్షలకు పైగా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. ఇంటర్

-మిగతా 2 లో..

## ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు

**యూరియా యాప్‌పై కేంద్రం ప్రశంసలు**

**సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా రైతులను ప్రోత్సహించాలి**

**ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్**

**అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశం**

హైదరాబాద్, జనవరి 20 : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్



-మిగతా 2 లో..

# బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా బాధ్యతలు

(మొదటిపేజీ తరువాయి)

స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు.

# చలాన్ల వసూళ్ల కోసం వాహనదారులను వేధించవద్దు

(మొదటిపేజీ తరువాయి)

తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.



# యూరియా యాప్‌పై కేంద్రం ప్రశంసలు

(మొదటిపేజీ తరువాయి)

ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్సిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మినట్లైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోని కేంద్ర ప్రాయోజిత పథకాలను తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలనుసారం ఒకొక్కటిగా పునరుద్ధరిస్తోందని, అందులో భాగంగా ఈ సంవత్సరం వివిధ పథకాల క్రింద ఇప్పటికే రూ.500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు సూచించారు. చ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరియా బఫర్ స్టాక్ లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వే రేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంటల శాటిలైట్ మ్యాపింగ్ డేటా రావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాల పంటల శాటిలైట్ మ్యాపింగ్ తో డేటా అందించాలని, డేట్గా ÷నైలైజ్ చేసేముందు ఒకసారి అధికారులతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని శాఖల డిపాజిట్లు ప్రైవేట్ కమర్షియల్ బ్యాంకులలో కాకుండా కో-ఆపరేటివ్ మరియు అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంకులలో చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. అందుకోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో కేంద్రం ఇచ్చిన లక్ష్యానికి రెట్టింపు ఎ÷-లాంటేషన్ జరిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి అన్నారు. తక్కువ పురోగతి ఉన్న ఆయిల్ పామ్ కంపెనీలను రద్దు చేసి, వాటిని ఆయిల్ ఫెడ్ సంస్థకు గాని, వేరే ఇతర కంపెనీలకు కేటాయించాలన్నారు. ఆయిల్ పామ్ కంపెనీలకు సంబంధించిన ఖాళీ ప్రదేశాలలో మోడల్ పామ్ అభివృద్ధి చేసి, ఆయిల్ పామ్ రైతుల సందర్శనార్థం ఉంచినట్లైతే, వారికి వచ్చే అనుమనాలను కూడా నివృత్తి చేసుకోవడానికి వీలు కలుగుతుందని అన్నారు. పామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 44 శాతానికి పెంచినట్లైతే టన్ను ఆయిల్ పామ్ ధర 25000 వరకు చేరుకుంటుందని, దాంతో రైతులకు కూడా ఆయిల్ పామ్ పంట వేయలనే కోరిక పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బ్జడెట్ సమావేశాలలోనే దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, ఊంఅం ఎండి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ

(మొదటిపేజీ తరువాయి)

రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్రంలో చేపట్టే భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ముఖ్యంగా భారత్ ఫ్యూచర్ సిటీపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ ను వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ అభివృద్ధి అవకాశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇది దేశంలోనే తొలి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. సుమారు 30 వేల ఎకరాల్లో విస్తరించే ఈ నగరంలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. దేశంలోనే తొలి కాలుష్య రహిత, పర్యావరణ హిత (నెట్ జీరో గ్రీన్‌ఫీల్డ్) స్మార్ట్ సిటీగా తెలంగాణలో రూపుదిద్దుకోనున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' అభివృద్ధి ప్రాజెక్టు ప్రత్యేకతలను దావోస్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. 30 వేల ఎకరాల్లో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే మ-రుబెని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వామ్యం కావడం గురించి తెలియజేయడంతో పాటు, రిలయన్స్ గ్రూప్ (వంతారా) ఏర్పాటు చేస్తున్న జంతు ప్రదర్శనశాల ప్రత్యేకతలను వివరించారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం తొలిరోజు వరుస భేటీలు నిర్వహించింది. అంతర్జాతీయంగా పేరొందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులతో రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మరోవైపు యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్‌మాగ్రీతో కూడా ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఫ్యూచర్ సిటీ గురించి చెప్పారు. ఈ భేటీల్లో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను సీఎం ఈ సందర్భంగా వివరించారు.

## ఫ్యూచర్ సిటీపై యూఏఈ ఆసక్తి

భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో తెలంగాణతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తెలిపారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఆసక్తితో ఉందన్నారు. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు రెండు




ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్కఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యంపై సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్ పర్టైజ్ ' ఆసక్తి చూపింది. సీఎం రేవంత్‌తో ఆ సంస్థ ప్రెసిడెంట్, సీఈఓ మొహమ్మద్ ఆసిఫ్ భేటీ అయ్యారు. తమ సంస్థలో ఏటా సుమారు 5 వేల మంది నైపుణ్యం కలిగిన సిబ్బంది నియామకం జరుగుతోందని, యంగ్ ఇండియాతో భాగస్వామ్యం తమకు ఉపకరిస్తుందని చెప్పారు. విద్యా, ఉద్యోగ అవకాశాల నడుమ ఉన్న అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు సీఎం చెప్పారు. మధ్య ఆసియా ప్రాంతంలో ఎక్స్ పర్టైజ్ సంస్థ పెట్రో కెమికల్స్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎరువులు, స్టీల్, సిమెంట్, వాటర్ ట్రీట్‌మెంట్, విద్యుత్ ఉత్పత్తి వంటి నైపుణ్యాధారిత రంగాల్లో ప్లాంట్ నిర్వహణ సేవలను అందిస్తోంది.

## తెలంగాణతో భాగస్వామ్యంపై రాయల్ ఫిలిప్స్ ఆసక్తి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్యంపై హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి చూపింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై చర్చించేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి బృందంతో భేటీ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ ఈ విషయం వెల్లడించారు. ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలను ప్రశంసించారు. కాగా ఇటీవల విడుదల చేసిన 'తెలంగాణ నెక్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026--2030' ప్రత్యేకతలను రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. ఔషధ తయారీ, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పారిశ్రామిక క్లస్టర్‌ను తెలంగాణలో నిర్మిస్తున్నట్లు సీఎం తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఏఐకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నెదర్లాండ్స్ ప్రధాన కార్యాలయాన్ని సదర్శించాల్సిందిగా సీఎం రేవంత్‌ను రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ ఆహ్వానించారు.

## పలు రంగాల్లో కలిసి పనిచేస్తామన్న గూగుల్

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. వ్యవసాయం, వాతావరణ మార్పు, పట్టణ కాలుష్య సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకుంటామని తెలిపింది. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లలో భాగస్వామ్యం పంచుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. సీఎం రేవంత్‌తో భేటీ అయిన గూగుల్ ఆసియా పసిఫిక్ ఏరియా (ఏపీఏసీ) ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా ఈ విషయాలు వెల్లడించారు. ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్ ఇన్నోవేషన్‌కు మరింత మద్దతు వంటి రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను సీఎం వివరించారు. తొలి 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్'ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినందుకు సంస్థ బృందానికి రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఆయా అంశాల్లో తెలంగాణకు పూర్తి స్థాయిలో మద్దతు అందించేందుకు గూగుల్ సిద్ధంగా ఉందని గుప్తా అన్నారు.

## యూనిలీవర్ జీసీసీ

ప్రపంచ వ్యాప్తంగా వస్తు వినియోగరంగంలో అగ్రగామిగా ఉన్న యూనిలీవర్ సంస్థ, హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటుపై ఆసక్తి వ్యక్తం చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ అండ్ ఆపరేషన్స్ ఆఫీసర్ విల్లెమ్ ఉయిజెన్తో సమావేశమయ్యారు. తెలంగాణలో జీసీసీ ఏర్పాటు అంశంపై విస్తృతంగా చర్చించారు. ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ చైర్మన్ అలోన్ స్టోపెల్‌తో కూడా సీఎం భేటీ అయ్యారు. వ్యవసాయం, వాతావరణ మార్పులకు సంబంధించిన ఇన్నోవేషన్ స్టార్టప్‌లకు సహకారాలపై విస్తృతంగా చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహా పలు రంగాల్లో ఇజ్రాయెల్ స్టార్టప్‌లతో కలిసి తెలంగాణ పైలట్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించనుంది.

# సిట్టు.. లట్టు.. పొట్టుకు మేము భయపడం

(మొదటిపేజీ తరువాయి)

నాపై నిరాధార ఆరోపణలు చేశారని.. విచారణ పేరుతో సమయం వృథా చేశారని అన్నారు. నోటీసులు వస్తే పారిపోమని.. ఎన్ని విచారణలు అయినా ఎదుర్కొంటామన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం సమైక్య రాష్ట్రంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడుతున్నారని.. కేసులు, అరెస్టులు మాకు కొత్తేమి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మారిందని.. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సింగరేణిలో వేల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరతీశాడని.. ఈ స్కామ్‌ను బట్టబయలు చేసినందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు.. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదు-ర్కోవాలని సవాల్ విసిరారు. దమ్ముంటే నన్ను విచారణ చేసినప్పుడు తీసిన వీడియో బైట పెట్టాలని.. అంతే కానీ చిల్లర లీకులు ఇవ్వొద్దని అన్నారు. ఇది లీకుల ప్రభుత్వం, స్కాముల ప్రభుత్వమని విమర్శలు గుప్పించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ముందే ఉన్నాయన్నారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు 7 గంటల పాటు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. విచారణ ముగిసిన తర్వాత జూబ్లీహిల్స్ పీఎస్ నుంచి నేరుగా ఆయన తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని సోమవారం హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. సిట్ నోటీసుల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని సిట్ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యారు. సిట్ చీఫ్ సజ్జనార్ నేతృత్వంలో దాదాపు ఏడు గంటల పాటు అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీ పాత్ర ఏంటి..? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేయించారని సిట్ ఆయనను ప్రశ్నించినట్లు సమాచారం. సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనే హరీశ్ రావును సిట్ విచారిస్తున్నట్లు తెలిసింది. చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్ రావు అనుచరులను పంజాగుట్ట పోలీసులు గతంలోనే అరెస్ట్ చేశారు. సిట్ కూడా వారి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసినట్టు తెలిసింది. ఐ న్యూస్ మాజీ ఎండీ శ్రవణ్ రావుతో కలిసి హరీశ్ రావు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు సిట్ ఆధారాలు సేకరించింది. ఈ క్రమంలోనే హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసింది. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సహా నిందితులైన మాజీ పోలీస్ అధికారుల వాంగ్మూలాలు, టెలికం సర్వీస్ ప్రొవైడర్ల నుంచి అందిన 618 నంబర్లకు చెందిన ఫోన్ ట్యాపింగ్ లిస్ట్ ఆధారంగా సిట్ దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, జైపాల్ యాదవ్‌ను ఇప్పటికే విచారించింది. వాళ్ల నియోజకవర్గాల్లో ప్రత్యర్థులు సహా వ్యాపారవేత్తల ఫోన్ ట్యాపింగ్ వివరాలు సేకరించింది.

# ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్, షబ్బీర్ అలీ సహా చాలామంది ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహేష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలపై రాజకీయ వేధింపులకు పాల్పడే ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. అలాగే బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. రాముడి, హిందు దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని.. ఎక్కడ ఎన్నికలు వచ్చిన అక్కడ హిందు, ముస్లింలకు బీజేపీ గొడవలు పెడుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేవలం ఓట్ల కోసమే బీజేపీ నాయకులు జైశ్రీరాం అంటున్నారని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్బంధలు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు కృషి చేశారని కొనియాడారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని.. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, ప్రతి గ్రామంలో సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాలనలో సర్పంచులదే మూడో స్థానమన్నారు.

# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలన్నారు. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. మీడియాలో వచ్చిన తర్వాతే నైని బ్లాక్ టెండర్లు రద్దు చేశారు. అంతకు ముందు టెండర్లు ఎందుకు రద్దు చేయలేదో భట్టి బయట పెట్టాలని ఆయన అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. బీఆర్ఎస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్‌లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారని రామచంద్రరావు తెలిపారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. మ-రోవైపు బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోంది. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాన్నారు.

# పర్యావరణ ప్రేమికులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ 'నగర్ వన్ యోజన' కింద నిధులు మంజూరయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా మావలా, యాపల్‌గూడ, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మండలం ఇందారం, చెన్నూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యెల్లంపేట, చెంగిచెర్లలో ఈ అర్బన్ ఫారెస్టులు ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆమోదించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణలో ఈ 6 కొత్త అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటుకు మొదటి విడత కింద 70 శాతం నిధులు రూ.8.26 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అటవీ ముఖ్య సంరక్షణాధికారిణి డాక్టర్ సి.సువర్ణ వెల్లడించారు. ఈ నిధులు తెలంగాణ అటవీ శాఖ పరిధిలోని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ద్వారా వినియోగించనున్నట్లు తెలిపారు. నగరాలు, పట్టణాల పరిధిలో అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటు ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడటం, కాలుష్యం తగ్గించడం, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం

(మొదటిపేజీ తరువాయి)

ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ నెల 23న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, 24న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జరుగబోతున్నాయి. ఇవి ముగిసిన తర్వాత ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు రానున్నాయి.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

(మొదటిపేజీ తరువాయి)

సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆర్ఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు - 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చేటప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపారు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూ లైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు.

# రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్

- బామ్మర్ది బాగోతం బయటపెడితే నోటీసులు
- దమ్ముంటే సింగరేణిపై సిబిఐ విచారణ జరపాలి
- చట్టాన్ని గౌరవించి సిట్ విచారణకు హాజరవుతున్నా
- మీడియాతో మాజీమంత్రి హరీష్ రావు




**హైదరాబాద్, జనవరి 20 :** రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడనని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది బాగోతం పొద్దున బయటపెడితే సాయంత్రం నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేటలో ఉంటే రాత్రి మా ఇంటి వద్ద సిబ్బందికి నోటీసులు ఇచ్చి వెళ్లారని తెలిపారు. చట్టాన్ని గౌరవించి నేను రాత్రి సిద్దిపేట నుంచి వచ్చి, ఇవాళ సిట్ విచారణకు వెళ్తున్నానని పేర్కొన్నారు. సిట్ విచారణకు బయల్దేరి వెళ్లేముందు హైదరాబాద్‌లోని కోకాపేట నివాసం వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. నిన్న బొగ్గు స్కాం బయట పెడితే ఒక్క మంత్రి, ఒక్క కాంగ్రెస్ నాయకుడు మాట్లాడలేదని హరీశ్‌రావు తెలిపారు. దండుపాళ్యం ముఠా వాటాలు పంచుకోవడంలో ఎలా తన్నుకుంటున్నారో బయట పెట్టానని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల ముందు అవినీతి బండారం బయట పడితే నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడ్డారని విమర్శించారు. సమైక్య రాష్ట్రంలో ఉద్యమంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని.. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నామని తెలిపారు. తాము తెలంగాణ ఉద్యమకారులమని.. కేసీఆర్ తయారుచేసిన సైనికులమని తెలిపారు. రేవంత్ రెడ్డి పిట్ట బెదిరింపులకు భయపడమని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి. మహిళలకు మహాలక్ష్మి ఏమైంది. అవ్వతాతలకు రూ.4వేల పింఛన్ ఎప్పుడు ఇస్తావని అడిగామని హరీశ్‌రావు తెలిపారు. హిల్ట్ పాలసీ, పవర్ స్కాం, భూ కుంభకోణాలు బయటపెట్టినామని పేర్కొన్నారు. నీ వాటాల విషయం ప్రజలకు అర్థమైందని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నావని మండిపడ్డారు. కృష్ణా, గోదావరి నీళ్లను ఏపీకి అప్పనంగా కట్టబెడుతూ తెలంగాణకు ద్రోహం చేస్తుంటే చూస్తూ ఊరుకోక నీ బండారం బయట పెట్టినామని తెలిపారు. అసెంబ్లీ లోపల, బయట నిలదీసినామని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల ముందు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారని.. మున్సిపల్ ఎన్నికల ముందు నాకు నోటీసులు ఇచ్చావని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయని బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తామంటున్నారని.. పట్టణాల్లో వడ్డీలేని రుణాలు ఇస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. మాకు నోటీసులు ఇచ్చి, ప్రజల్ని ఎంగేజ్ చేస్తున్నాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఒత్తిడిని సీఎం రేవంత్ రెడ్డి తట్టుకోలేక పోతున్నాడని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అంచనాలు తప్పాయని అన్నారు. 40 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని అన్నారు. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో అయినా లాభం పొందాలని కేసులు, విచారణ అంటున్నాడని మండిపడ్డారు. రెండేళ్ల నుంచి రేవంత్ రెడ్డి ఇదే డ్రామా ఆడుతున్నాడని తెలిపారు. గతంలో నాపై ఫోన్ ట్యాపింగ్ కేసు పెడితే, సుప్రీంకోర్టు చెంప చెల్లుమని పించేలా తీర్పునిచ్చిందని అన్నారు. న్యాయం మావైపు ఉంది కాబట్టి హైకోర్టులో కూడా గెలిచామని తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిందని.. ఇదే సీరియల్ ఇంకా ఎన్ని రోజులు నడుపుతావని మండిపడ్డారు. నువ్వు ఎన్ని డైవర్షన్లు చేసినా మీ స్కాంలు బయటపెడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఆంధ్రాకు అమ్ముడుపోయిన దానిపై నిలదీస్తూనే ఉంటామన్నారు. బొగ్గు స్కాంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాస్తున్నానని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యింది నిజం కాకపోతే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. తన బామ్మర్దితో కలిసి రేవంత్ రెడ్డి చేస్తున్న స్కాంపై విచారణ జరిపించాలన్నారు. నైనీ బ్లాక్ ఒక్కటే కాదు.. అన్ని టెండర్లను రద్దు చేయాలన్నారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలన్నారు. బీజేపీ వెంటనే స్పందించి దొంగలను అరెస్టు చేయాలని, అవినీతి సొమ్మును కక్కించాలని డిమాండ్ చేశారు. సింగరేణి డబ్బులతో సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడుతున్నాడని.. షోకుల కోసం సింగరేణి డబ్బులు ఖర్చు చేస్తుంటే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థ మీద తనకు నమ్మకం ఉందని హరీశ్‌రావు తెలిపారు. నేను తప్పు చేయలేదు.. కేవలం బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే ఈ కేసు పెట్టారని పేర్కొన్నారు. ఇది రాజకీయ డ్రామా అని అన్నారు. మేం భయపడం.. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కేసులో రేవంత్ రెడ్డి నన్ను ఎంత ఇన్వాల్వ్ చేసినా సుప్రీంకోర్టు, హైకోర్టు కొట్టివేసిందని తెలిపారు. నీ అవినీతి కుంభకోణాలు బయటపెడతామని.. తెలంగాణ ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు.

## ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో ఇంకెన్నాళ్లీ డ్రామాలు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




**హైదరాబాద్, జనవరి 20 :** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పేరుతో ఇంకెన్నాళ్లు డ్రామాలు ఆడతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ కేసులో మంగళవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును సిట్ అధికారులు విచారించడంపై ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్‌కు కారకులైన ఒక్క నాయకుడినైనా అరెస్టు చేశారా? అని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "ఫోన్ ట్యాపింగ్ సూత్రధారు లైన తండ్రీకొడుకులను ఎందుకు విచారించట్లేదు? తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని హరీశ్ రావు గతంలో చెప్పారు. చాలా రోజులు ఆయన ఫోన్ కూడా మాట్లాడని విషయం మీకు తెలియదా? రెండేళ్లుగా సాగుతున్న విచారణలో కొండను తవ్వి కనీసం ఎలు కను కూడా పట్టలేకపోయారు. కేసీఆర్ సర్కార్ మాదిరిగానే ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసును వాడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారుల్ని వెంటనే అరెస్టు చేయాలి" అని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు.



## సిట్ విచారణ కాదు.. పిచ్చి విచారణ : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 20 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణపై కేటీఆర్ స్పందించారు. ఇది సిట్ విచారణ కాదని.. పిచ్చి విచారణ అని వ్యాఖ్యానించారు. సిట్ విచారణకు మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరైన నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. న్యాయం కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకైనా వెళతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. హామీలు నెరవేర్చలేక నిలదీసిన వారిపై కేసులు నమోదు చేస్తోందని విమర్శించారు. సింగరేణి టెండర్ల కుంభకోణంలో అసలు సూత్రధారి సీఎం బావమరిది సృజన్‌రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.



## భైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొన్న కంటెయినర్
- నలుగురు దుర్మరణం

**నిర్మల్, జనవరి 20 :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భైంసా బస్ డిపో సమీపంలో కారు– కంటైనర్ లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. మృతులు నిర్మల్ జిల్లా కుబేర్ మండలం కుప్టి గ్రామానికి చెందిన వారిగా తెలుస్తోంది. మృతుల్ని బాబన్న, భోజరాం పటేల్, రాజన్న, వికాస్‌గా గుర్తించారు. ఈ నలుగురు హైదరాబాద్ నుంచి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. కారు అదుపుతప్పి కంటైనర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో రోడ్డుపై రాకపోకలకు ఆటంకం కలిగింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్షలు

### 30న కీ విడుదల చేయనున్నట్లు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 20 :** తెలంగాణలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి.. జనవరి 3న ప్రారంభమైన టెట్ పరీక్షలు జనవరి 20 వరకు జరిగాయి. ఈ సందర్భంగా టెట్ కన్వీనర్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు . రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని.. జనవరి 30న టెట్ పేర్క్షలకు సంబందించిన కీ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈసారి టెట్ పరీక్షకు మొ–త్తం 82.09 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రకటించారు టెట్ కన్వీనర్. టెట్ పేపర్–1, 2లకు కలిపి మొత్తం రెండు లక్షల 38 వేల మంది దరఖాస్తు చేసుకోగా..82.9 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఈసారి ఇన్ సర్వీసు టీచర్లు 71 వేల 670 మంది టెట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ తప్పనిసరి అంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన క్రమంలో ఈసారి భారీ సంఖ్యలో పోటీ నెలకొంది. టెట్ ఫలితాలు ఫిబ్రవరి 10 నుంచి 16 తేదీల మధ్య విడుదలవుతాయని తెలుస్తోంది.

## వేధింపుల కేసులు మీకు అలవాటు

- మీ హయాంలో నేనూ బాధితుడినే
- కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ బల్మూరి వెంకట్



**హైదరాబాద్, జనవరి 20 :** బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ నేతలపై అనేక వేధింపు కేసులు పెట్టిన విషయం మరిచనట్లు ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కోసం హరీశ్ రావు అవయవాలు దానం చేసినట్లు.. బామ్మర్ది పోయి బావను పరామర్శిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా కేసులు పెట్టి తనను ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. 'గాంధీ భవన్ లోపలికి వచ్చి అర్ధరాత్రి నన్ను అరెస్ట్ చేశారు. నా కుటుంబ సభ్యులు సహా మా వాచ్‌మెన్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు. రేవంత్ రెడ్డిపై డ్రోన్ కేసు పెట్టి 14 రోజులు జైల్లో పెట్టలేదా? గత ప్రభుత్వంలో ఎథికల్ హ్యాకర్‌ను ట్రైనింగ్ కోసం బయటి దేశాలకు పంపారా? లేదా.? నేను ఎక్కడికైనా వచ్చి ప్రమాణం చేస్తా, మీరూ వచ్చి ప్రమాణం చేస్తారా?' అని ఎమ్మెల్సీ వెంకట్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన ఆరోపణలకు బల్మూరి కౌంటర్ ఇస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంలో స్కామ్‌లే అని కేటీఆర్ అంటున్నారని.. ఆధారాలుంటే బయటపెట్టాలని ఛాలెంజ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబ గూడు పుటానీలో కవిత భాగస్వామి అని.. అందుకే ఆమెను బయటకు పంపారన్నారు. కేటీఆర్ పదే పదే సృజన్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారని.. ఆయన చెప్తున్న సృజన్ రెడ్డి.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడేనని బల్మూరి వివరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి వెంకట్ మాట్లాడుతూ.. చక్రధర్ గౌడ్ వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టేసిందని.. ఫోన్ ట్యాపింగ్ కేసుకు దానికి సంబంధం లేదన్నారు. ఏ విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 'లోపల జరుగుతున్న విచారణ మీకు ఎలా తెలుసు? మీకు ఎవరైనా కోవర్టులు ఉన్నారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ బల్మూరి.



## ఇకపై దుర్గం చెరువు బాధ్యత మాది

### హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, జనవరి 20 :** నగరంలోని దుర్గంచెరువుపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. చెరువు పరిసర ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. జీహెచ్ఎంసీ, జలమండలి, నీటిపారుదల, రహేజా అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ సమీప ప్రాంతాల నుంచి మురుగునీరు చేరడం వల్లే దుర్గం చెరువులో గుర్రపుడెక్క భారీగా పెరిగిందన్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోలేదని.. ఇకపై ఈ చెరువు బాధ్యతను హైడ్రా తీసుకుంటుందని చెప్పారు. దుర్గంచెరువులో గుర్రపుడెక్క పెరగడంతో పర్యాటకం దెబ్బతింది. దీంతో చెరువులో పర్యాటక బోట్లు నిలిచిపోయాయి. బోటింగ్ లేకపోవడంతో సందర్శకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శాఖల మధ్య సమన్వయ లోపంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ దుర్గం చెరువును పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టారు.



## కొండగట్టు అంజన్న క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో తాకిడి పెరిగింది. వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీతో ఘాట్ రోడ్డుపై వాహనాలు కాసేపు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీకరించారు. ఆలయంలో ఏర్పాట్లను ఈవో శ్రీకాంతరావు పరిశీలించారు.

## కాంగ్రెస్ పాలనలో పడకేసిన పట్టణాభివృద్ధి

- ఉమ్మడి జిల్లాలో మళ్లీ గెలుపు మాదే
- బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్న వేముల




**నిజామాబాద్, జనవరి 20 :** పట్టణపోరు లోనూ బిఆర్ఎస్ సత్తా చాటుతుందని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌కు చుక్కలు చూపిస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలే మన పార్టీ బలానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. మున్సిపాలిటీలో ఓట్లు అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. అధికారంలోకి రాకముందు పట్టణాల పరిస్థితి ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా మారిందో ప్రజలందరికీ తెలుసన్నారు. బిఆర్ఎస్ రాకముందు పట్టణాల్లో మురికి కాలువలు, చెడిపోయిన రోడ్లు, అపరిశుభ్రతతో ఉండేదని, తాము పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే పట్టణాలను మార్చగలిగామని, రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. అదేవిధంగా ఆర్అండ్‌బీ శాఖ ద్వారా సెంట్రల్ లైటింగ్, డివైడర్ల కోసం నిధులు తీసుకురాగలిగామని చెప్పారు. ప్రతి వెయ్యి ఓట్లు ఉన్న వార్డుకు సుమారు రూ.6 కోట్ల వరకు నిధులు కేటాయించేలా అభివృద్ధి చేశామని వివరించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లనీరు అందించామని, నియోజకవర్గానికో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, రైతుల కోసం చెక్‌డ్యామ్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ అభివృద్ధి కారణంగానే మున్సిపాలిటీలో ఓటు అడిగే హక్కు మాకే ఉందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మనం మంజూరు చేసిన నిధులతో పనులు కూడా పూర్తి చేయడం లేదని తీవ్ర విమర్శలు చేశారు. వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పూర్తి చేయకుండా, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల ముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటింటికి తిరిగి గ్యారంటీ కార్డులు కాంగ్రెస్ నాయకులతో పంచించారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ గ్యారంటీలను పూర్తిగా అటకెక్కించారని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ 'కాంగ్రెస్ బాకీ కార్డు'ను రూపొందించిందని, ఈ కార్డుల ద్వారా గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఎంత బాకీ పడిందో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రూ.2500 చేయూత పెన్షన్, రూ.4000 ఆసరా పెన్షన్ పెంపు, తులం బంగారం, విద్యా భరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు, 4000 నిరుద్యోగ భృతి, రూ.2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా రూ.15,000, ప్రత్తి పంటకు రూ.500 బోనస్ వంటి అనేక హామీలను కాంగ్రెస్ అమలు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగడానికి ఇంటికి వచ్చినప్పుడు ఈ బాకీ కార్డును చూపించి, హామీలు నెరవేర్చితేనే ఓటు వేస్తామని, లేకపోతే ఓడిస్తామని ప్రజలు స్పష్టంగా చెప్పాలని పిలుపునిచ్చారు. పార్టీలో టికెట్లు ఆశించే వారు ఎంతమంది ఉన్నా, ఎవరికి టికెట్ వచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రజలు ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని వేముల ప్రశాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ట్రావెల్స్ బస్సు

### 12మంది ప్రయాణికులకు గాయాలు

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 20 :** రాజమండ్రి నుంచి హైదరాబాద్ వెళుతున్న ట్రావెల్స్ స్లీపర్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గట్టుగూడెం వద్ద ఈ ప్రమాదం జరిగింది. బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 12 మందికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. బస్సు అశ్వారావుపేట దాటి సుమారు 20 కిలోమీటర్లు వెళ్లిన తర్వాత గట్టుగూడెం వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడినట్టు తెలుస్తోంది. క్షతగాత్రులను పోలీసు వాహనాలు, అంబులెన్సుల ద్వారా సమీప ఆస్పత్రికి తరలించారు. స్థానిక పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# వరుస ఎన్నికలతో ఖజానాపై భారం!



**ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తున్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు.**

ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌చార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గరి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహారచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

ఈ జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీ లు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే టెన్షన్‌తో ఉన్న ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. వార్డుల వారీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు, వారి గెలుపోటములపై ప్రభావం చూపే అంశాలను బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు.

రాజకీయ పార్టీ లీడర్లు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. యువ ఓటర్లకు గాలం వేసేందుకు వార్డుల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు ప్రారంభిం చారు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో పట్టణపోరు ప్రారంభం కానుంది. అందుకు అన్ని పార్టీలు కసరత్తులో ఉన్నాయి. గెలుపుపై ధీమాగానూ ఉన్నాయి. అయితే ప్రతి ఎన్నికల్లో నూ పార్టీలు గెలుస్తున్నాయి. ప్రజలు ఓడుతున్నారు. దీనిని వారు గుర్తించడం లేదు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం పెరిగింది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఇది బయట పడింది. డబ్బులు తీసుకుని ఓట్లు వేయలేదని కొందరు అభ్యర్థులు తమ డబ్బులను వాప స్ ఇవ్వాలని నిలదీసారు. ఇలాంటి సంస్కృతి పోతే తప్ప నిజాయితీగా ఎన్నికలు సాగవు.

# పాలమూరు జిల్లాలో వేడెక్కిన మున్సిపల్ పోరు

- రిజర్వేషన్ల ఖరారుతో రంగంలోకి ఆశావహులు
- సిఎం సొంత జిల్లా కావడంతో ప్రత్యేక దృష్టి
- అన్ని పార్టీల్లోనూ గెలుపుపై ఆశాభావం



**మహబూబ్‌నగర్, జనవరి 20 :** ఉమ్మడి పాలమూరు జిల్లాపై ఇప్పుడు అందరి దృష్టి పడింది. సిఎం సొంత జిల్లా కావడంతో పాటు, ఇప్పుడు ఇక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. తమ జిల్లాలో ఏదో ఒక పనిమీద పరుగులు పెడుతున్నారు. దీంతో ఈ ఉమ్మడి జిల్లా మున్సిపాలిటీలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఏడు మున్సిపాలిటీలు ఉండగా.. జడ్చర్ల పాలకవర్గం పదవీ కాలం ఇంకా పూర్తి కాలేదు. మహబూబ్‌నగర్, నారాయణ పేట జిల్లాల్లోని భూత్పూర్, దేవరకద్ర, కోస్గి, మద్దూరు, మక్తల్, నారాయణపేట మున్సిపాలిటీలు, మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో కాంగ్రెస్ హైకమాండ్ గెలుపు బాధ్యతలను జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు అప్పగించింది. మంత్రి దామోదరకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ బాధ్యతలను అప్పగించింది. ముందుగా ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలోని లీడర్లతో సమావేశం కానున్నారు. వార్డులు, డివిజన్లలో పార్టీ పరిస్థితి, ప్రతిపక్షాల బలాలు, బలహీనతలపై చర్చించనున్నారు. పార్టీ నుంచి పోటీకి ఎవరు ఆసక్తి చూపుతున్నారు. ఏయే స్థానాల్లో లీడర్ల మధ్య పోటీ ఎక్కువగా ఉంది. అక్కడ ఎవరిని బరిలోకి దింపితే గెలిచే అవకాశం ఉంది. ఎవరిని నిలపాలి..ఎవరిని తప్పించాలి.. రెబల్స్ ఉంటే వారిని బుజ్జగించి.. ఇతర అవకాశాలు కల్పించేలా హైకమాండ్ నుంచి హామీలు ఇప్పించే ప్రయత్నాలు చేయనున్నారు. దీనికితోడు వార్డులు, డివిజన్ల వారీగా ఎప్పటికప్పుడు ప్రజానాడిని, అక్కడి పరిస్థితులను లీడర్లతో సమీక్షించనున్నారు. అసరమైతే రెండు, మూడు డివిజన్లకు ఒక లీడర్‌ను ఇన్ చార్జీగా నియమించే అవకాశాలు ఉన్నాయి. వార్డులు, డివిజన్లలో పర్యటిస్తూ పార్టీ క్యాండిడేట్లను గెలిపించే బాధ్యతను తీసుకోనున్నారు. ఇకపోతే పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు పలుచోట్ల సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించి, ఖర్చులను వార్డు లీడర్లు భరించారు. నడిగడ్డలో ఈసారి త్రిముఖ పోటీ నెలకొంది. ఇప్పటికే కాంగ్రెస్ సమావేశాలు నిర్వహించి మున్సిపల్ ఎన్నికలకు క్యాడర్ ను సిద్ధం చేసింది. బీజేపీ నాయకులు కూడా ప్రతిరోజు మీటింగ్ లు పెట్టుకుంటూ కార్యకర్తల్లో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రులు ఇప్పటికే రెండుసార్లు సమావేశాలు నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్నాయి. గద్వాలలో 37 వార్డులు, అయిజలో 20 వార్డులు, అలంపూర్ లో 10, వడ్డేపల్లిలో 10 వార్డులు ఉన్నాయి. వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల వేడి మొదలు అయింది. ఇప్పటికే కొన్ని చోట్ల వివిధ పార్టీల నుంచి పోటీలో ఉండే అభ్యర్థులు వార్డులో ప్రభావం చూపే ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. కుల సంఘాలు, యూత్ లీడర్లను కలిసి తమకు మద్దతు తెలియజేయాలని కోరుతున్నారు. గెలుపే లక్ష్యంగా పోటాపోటీగా ప్రచారం చేయడంతో పాటు నజరానాలు పంపిణీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ తీవ్రంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గద్వాల మున్సిపాలిటీలో మూడు పార్టీలు బలంగా ఉండడంతో ఎక్కువ స్థానాలు గెలుపొంది చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అందరూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.

అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ, ఆలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీ ల్లో కూడా పోరు రసవత్తరంగా మారనుంది. వార్డుల్లో పోటీ చేసేందుకు ప్రతి వార్డుకు ముగ్గురిని ఎంపిక చేసి వారి పేర్లను హైకమాండ్‌కు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. లోకల్‌గా ఎలాంటి ఇబ్బంది లేకుండా హైకమాండ్ ఎంపిక చేసేలా చూస్తున్నారు. వార్డుల్లో గెలిచే అభ్యర్థులకే పార్టీ టికెట్ ఇచ్చేలా వ్యూహాత్మకంగా పార్టీలు వ్యవహరిస్తున్నాయి. వార్డుల్లో ఏ వర్గానికి చెందిన ఓట్లు ఎక్కువగా ఉన్నాయనే విషయంతో పాటు ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్థులను నిలబెట్టేందుకు మూడు పార్టీలు తమవంతు ప్రయత్నం చేస్తున్నాయి.

# శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు

- విచారణలో దూకుడు పెంచిన ఈడీ
- మూడు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు



**తిరువనంతపురం, జనవరి 20 :** శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇటీవల సుప్రీం కూడా ఈ ఏసుపై సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళ వారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్‌లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరింత క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టడానికి బంగారు తాపడాల పునరుద్ధరణ పనుల్లో భాగమైన ఇతర అధికారులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన టీడీబీ మాజీ అధ్యక్షులు ఎ.పద్మకుమార్, మాజీ సభ్యుడు కె.పి.శంకరదాస్‌ల హయాంలోనే ఈ అక్రమాలకు బీజం పడిందన్నారు. శబరిమల ఆలయంలో ఆన్-సైట్ తనిఖీ చేయా లని కేరళ హైకోర్టు ఇటీవల సిట్ అధికారులను ఆదేశించింది. మరోవైపు ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని భక్తులు, పలువురు అధికారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో ఆలయ ప్రధాన పూజారి సహా ఇప్పటివరకు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

# రాజ్యసభలో పలు బిల్లులు పెండింగ్

## జనాభా నియంత్రణ సహా 19 బిల్లుకు దక్కని మోక్షం



**న్యూఢిల్లీ, జనవరి 20 :** రాజ్యసభలో 19 ప్రభుత్వ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 1992 నాటి జనాభా నియంత్రణకు సంబంధించిన బిల్లు కూడా ఉంది. రాజ్యసభ అనేది శాశ్వత సభ, ఇది ఎప్పటికీ రద్దు చేయబడదు. దాని సభ్యులలో మూడింట ఒక వంతు మంది ప్రతి రెండేళ్లకు పదవీ విరమణ చేస్తారు. లోక్‌సభ లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు సభ రద్దయితే, అవి కూడా రద్దవుతాయి. రాజ్యసభలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడూ రద్దు కావు. రాజ్యసభ బులెటిన్ ప్రకారం.. ప్రస్తుతం 19 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో పురాతనమైనది రాజ్యాంగ (79 సవరణ) బిల్లు-1992. జనాభా నియం త్రణ, చిన్న కుటుంబ నియమాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలని, ప్రాథమిక విధుల్లో చిన్న కుటుంబ నియమాన్ని ప్రోత్సహించడం, స్వీకరించడం చేర్చాలని ప్రభుత్వ విధాన నిర్దేశక సూత్రాలను సవరించాలని ఈ బిల్లు ప్రతిపాదించింది. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే ఎంపి లేదా ఎమ్మెల్యేను అనర్హులుగా ప్రకటించాలని కూడా ఇది ప్రతిపాదించింది. పెండింగ్ బిల్లుల్లో ఢిల్లీ అద్దె (సవరణ) బిల్లు-1997 కూడా ఉంది. ఇది అ÷-దదె నియంత్రణ చట్టాలను ఆధునీకరించడానికి ఉద్దేశించిన ఢిల్లీ అ÷-దదె చట్టం-1995ను సవరించడానికి ఉద్దేశించబడింది. కానీ అద్దెదారులు, భూస్వామి సమూహాల నుండి గణనీయమైన వ్యతిరేకతను ఎదుర్కొంది. ప్రభుత్వం సీడ్ బిల్లు-2025 తీసుకు రావడానికి ప్రయత్నిస్తుండగా, పెండింగ్ బిల్లుల్లో సీడ్స్ బిల్లు-2004 ఉంది. ఇది అమ్మకం, దిగుమతి, ఎగుమతి కోసం విత్తనాల నాణ్యతను నియంత్రించడం, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సరఫరాను సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన అంతర్రాష్ట్ర వలస కార్మికుల (ఉపాధి నియంత్రణ, సేవా పరిస్థితుల) సవరణ బిల్లు-2011 కూడా పెండింగ్‌లో ఉంది. యుపిఎ-2లో ప్రవేశపెట్టిన ఇతర పెండింగ్ బిల్లుల్లో భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంబంధిత చట్టాలు (సవరణ) బిల్లు-2013, ఉపాధి మార్పిడి సవరణ బిల్లు-2013, పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్ వ్యవస్థీకరణ (మూడో) బిల్లు-2013 ఉన్నాయి. న్డిఎ పాలనలో ప్రవేశపెట్టిన పెండింగ్ బిల్లుల్లో అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాంలలో స్వయం ప్రతిపత్తి మండళ్ల ఆర్థిక, కార్యనిర్వాహక అధికారాలను పెంచడంతో ఈశాన్య ప్రాంతంలో గిరిజన స్వయం ప్రతిపత్తిని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన బిల్లు. ప్రవాస భారతీయుల వివా హ నమోదు బిల్లు-2019 వంటి బిల్లులు ఉన్నాయి. తాజాగా ది పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ బిల్లు-2020 పెండింగ్‌లో ఉంది.




# లక్షన్నర దాటిన పసిడి

**ముంబయి:** బంగారం, వెండి ధరలు దూసుకెళుతున్నాయి. టీ20 మ్యాచ్‌లో బ్యాటర్ల అవతారం ఎత్తి తమ వీరోచిత ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నాయి. పసికూనపై ఓపెనర్లుగా దిగిన బ్యాటర్ల మాదిరిగా పరుగుల కసిని తీర్చుకుంటున్నాయి. ఆకాశమే హద్దుగా సిక్సర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలోనే స్కోరుబోర్డుపై తొలిసారి వెండి రూ.3 లక్షల మార్కును నమోదు చేయగా.. తానేమీ తీసిపోను అన్నట్లుగా బంగారం రూ.1.50 లక్షల మార్కును చేరుకుంది. తక్కువ ధరలో ఉన్నప్పుడు కొనుగోళ్లు జరిపిన వారు దీన్ని చూసి కేరింతలు కొడుతుండగా.. తగ్గితే కొందామని భావిస్తున్న మధ్యతరగతి వ్యక్తి ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యాడు. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో మార్చి నెల డెలివరీ కిలో వెండి ధర మంగళవారం మరో రూ.9,674 పెరిగి రూ.3.19 లక్షలకు చేరువైంది. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ఫిబ్రవరి డెలివరీ ఒక్క రోజులోనే రూ.2,560 పెరిగి రూ.1.48 లక్షలకు చేరింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నానికి 10 గ్రాముల బంగారం ధర తొలిసారి రూ.1.50 లక్షలు దాటింది. వెండి రూ.3.15 లక్షల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,714 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 94.37 డాలర్లుగా ఉంది. డాలరుతో రూపాయి మారకం విలువ మళ్లీ 91 మార్కును దాటడంతో ఆ ప్రభావం కూడా దేశీయంగా వీటి ధరల పెరుగుదలకు దోహదం చేస్తోంది.

# భార్యపై అనుమానంతో హత్య

## రోకలిబండతో బాది అంతమొందించిన భర్త

**హైదరాబాద్, జనవరి 20 :** మూడు ముళ్ల బంధంతో ఏడు అడుగులు వేసి తనతో వచ్చిన భార్యపై ఓ భర్త అనుమానం పెంచుకున్నాడు. ఆగ్రహంతో ఆమెపై రోకలి బండతో దాడి చేశాడు. దీంతో భార్య అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన హైదరాబాద్ బోరబండ అహ్మద్‌నగర్ డివిజన్‌లోని రాజీవ్ నగర్‌లో మంగళ వారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. భార్య సరస్వతి(35)పై భర్త అనుమానం పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో దంపతుల మధ్య తరచూ ఘర్షణ జరిగేది. అలాగే మంగళవారం మ-రోసారి ఘర్షణ జరిగింది. దీంతో ఆగ్రహించిన భర్త.. భార్య తలపై రొకలి బండతో బలంగా కొట్టాడు. తలకు తీవ్ర గాయం కావడంతో.. ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బోరబండ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికులను విచారించిన పోలీస్ అధికారులు. వివరాలు సేకరించారు.



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

**పఠాన్ చెరువు, రాజముద్ర న్యూస్ :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆరచవతీతీచస్ పార్టీకి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యులు నారాయణ దాసు, సంపత్ రెడ్డిలతో పాటు నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్ నాయక్ వారి అనుచరులతో కలిసి సుమారు 50 మంది బీఆరచవతీతీచస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ఈ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, కాట శ్రీనివాస్ గౌడ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎంతోమంది యువత నిరుత్సాహం గా ఉన్నారని, రేవంత్ రెడ్డి సర్కార్ వీరికి అనేక రకాల ఉపాధి అవకాశాలను కల్పించడం పట్ల ఆకర్షితులైన యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని,మేము మా ప్రభుత్వం వీరికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.



### హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న..
## బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

**పఠాన్ చెరువు, రాజముద్ర న్యూస్ :** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో బీఆరచవతీతీచస్ నాయకులు, ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ఉర్సు ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో సౌహార్దం, శాంతి ఐక్యతను పెంపొందించే సంప్రదాయ కార్యక్రమాలని పేర్కొన్నారు. ప్రజలందరి శ్రేయస్సు, సుఖసంతోషాలు అభివృద్ధి కోసం ఇలాంటి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లియాకత్ అలీ, బషీర్, ఆదిత్య రెడ్డి , మైనారిటీ సోదరులు, ఎంపీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రుడు అనుగ్రహంతోనే సుఫలా యాత్ర

- ఎలాంటి రాజకీయ, స్వప్రయోజనాలు లేవు
- శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** అందరికి ఆరోగ్యం. భూమికి,రైతులకు, సమాజం కోసమే సుఫలా యాత్ర ను చేపట్టినట్లు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోన్నిసిద్దార్ధ యోగ. విద్యాలయంలో మంగళవారం పాదయాత్ర ను ప్రారంభించారు.తొలుత జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రామచంద్రుడు అనుగ్రహం తోనే నేలకొండపల్లి నుంచే సఫలా యాత్ర ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో ఎలాంటి రాజకీయాలు, స్వప్రయోజనాలు లేవన్నారు.సుఫలా అయినా భూమిని నిస్ఫలంగా చేసే ప్రయత్నాన్ని మనమే మార్చుకోవాలని అన్నారు. మనందరిని పోషించే భూమి ని రెండు,మూడు పంటలు పండిస్తే తాగటానికి కూడ నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అత్యాస ఉంటే సమూల నాశనమే అన్నారు. మానవులు ఆలోచన చెడితే జీవితమంతా విషమే అన్నారు.మనిషికి కావాల్సిన వాటిని అందిస్తున్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.గాలిని, నీటిని, నేల ను మనిషి పాడుచేస్తున్నాడని అన్నారు. 250 ఏళ్ల కు పూర్వమే ప్రకృతి పై దాడి జరుగుతుందని అన్నారు. ప్రతీ వస్తువులో మానవుడు ఉన్నాడని అన్నారు. ప్రకృతి బాగున్నప్పుడే మనిషి బాగుంటాడన్నారు.మనిషి ఒంటరి జీవికాదని.సంఘజీవి అన్నారు.సర్వ సేవ చేసినప్పుడే మాదవ సేవ చేసినట్లు అన్నారు.మాదవ సేవగా సర్వ ప్రాణి సేవ అన్నారు.పిల్లల భవిష్యత్ బాగుండాలంటే మంచి భూమి, మంచి నీరు ఇవ్వాలని అన్నారు. రైతులకు, భూమి కి సమాజం కు క్షేమం,కలగాలనే ఉద్దేశ్యంతో సుఫలా యాత్ర ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రకృతి, గోవులను, భూమాత ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వాటిని నాశనం చేసి.మన తరాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్పీ.వీ.శ్రీనివాస్, సీపీఐ జాతీయ నాయుకులు కె. నారాయణ,నల్లమల్ల వెంకటేశ్వరరావు,డాక్టర్.కె.వై.రామచంద్రరావు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు,భక్తులు, వ్యవసాయ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

## జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పూర్తి స్థాయి చర్యలు.

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం,రాజముద్ర న్యూస్ :** జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జంక్షన్ లు, ప్రధాన రహదారులపై జరిగే ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీ చేపట్టిన చర్యల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని, జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు. 30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆరచవతీతీచ ఏ. పద్మశ్రీ, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల కృషి..
# విద్యుత్ సమస్యల పరిష్కారం

- టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ నరసింహులు ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ
- సిఈ కామేష్, టీజీ ఎస్పీడీసీఎల్ హబ్సిగూడ డివిజన్ ఎస్ ఈ పి. వెంకన్న, డి లింగయ్య, ఏడిఈ విజయ్ కుమార్ రెడ్డి, ఏఈ సత్యనారాయణ రెడ్డిల ప్రజా బాట సమస్యలకు శాశ్వత పరిష్కారం
- మూసి పరివాహక ప్రాంత ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా నిరంతర కృషి
- పాడైపోయిన విద్యుత్ కండక్టర్లను తొలగించి ఏబి కేబుల్స్ అమర్చడం వలన మెరుగైన విద్యుత్ సరఫరా
- డైరెక్టర్ నరసింహులు, ఎస్ ఈ వెంకన్న, ఏఈ సత్యనారాయణ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ ప్రజలు





**మేడిపల్లి, రాజముద్ర న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీజీఎస్పీడీసీఎల్ అధికారులు క్షేత్రస్థాయిలో చేస్తున్న కృషి సత్ఫలితాలను ఇస్తోంది. విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారు.

### నిరంతర పర్యవేక్షణలో డైరెక్టర్ నరసింహులు

టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ నరసింహులు నేతృత్వంలో విద్యుత్ వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆయన నిరంతర పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయపరుస్తూ, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ముఖ్యంగా మూసి పరివాహక ప్రాంతాల్లో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.

### ప్రజా బాటలో అధికారులు :

హబ్సిగూడ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సి.ఈ కామేష్, ఎస్.ఈ పి. వెంకన్న, డి. లింగయ్య, ఏడీఈ విజయ్ కుమార్ రెడ్డి, ఏఈ సత్యనారాయణ రెడ్డిలు విశేషంగా కృషి చేస్తున్నారు. "ప్రజా బాట" కార్యక్రమంలో భాగంగా వీరు స్వయంగా కాలనీలను సందర్శించి, వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. కేవలం ఫిర్యాదులు తీసుకోవడమే కాకుండా, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తూ అధికారులంటే కేవలం కార్యాలయాలకే పరిమితం కాదని నిరూపిస్తున్నారు.

### ఏబి కేబుల్స్‌తో మెరుగైన సరఫరా :

చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించిన అధికారులు, పాతబడిన, పాడైపోయిన విద్యుత్ కండక్టర్లను (వైర్లు) తొలగించారు. వాటి స్థానంలో అత్యాధునిక ఏబి (ఏరియల్ బంచ్డ్) కేబుల్స్‌ను అమర్చారు. దీనివల్ల విద్యుత్ అంతరాయాలు తగ్గడమే కాకుండా, షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు కూడా తప్పుతాయని అధికారులు వెల్లడించారు.

### కాలనీవాసుల హర్షం - అధికారులకు కృతజ్ఞతలు :

తమ సమస్యలను విన్న వెంటనే స్పందించి పరిష్కరించిన అధికారులపై బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. డైరెక్టర్ నరసింహులు, ఎస్.ఈ వెంకన్న, ఏఈ సత్యనారాయణ రెడ్డిలకు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ అధికారుల పనితీరు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ అధ్యక్షులు మునికుంట్ల నరేష్ గౌడ్, సెక్రటరీ రావు నాగిరెడ్డి, అడ్వైజర్ ఎస్వీఎస్ ప్రసాద్, కాలనీవాసులు రాజు, మునికుంట్ల యాదగిరి, పలువురు విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యానవన పంటల సాగుపై అధిక దిగుబడులు సాధించాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ఉద్యానవన పంటల సాగుపై పూర్తిగా అవగాహన పెంచుకొని అధిక దిగబడులతో ఆర్థిక లాభాలతో ముందుకు సాగాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు. వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి, మదనపల్లి గ్రామాల్లో మంగళవారం ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులతో ఉద్యానవన శాఖ అధికారులు, వివిధ బ్యాంకర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... ఉద్యానవన పంటలను నాణ్యతతో పండించినట్లయితే అధిక లాభాలను ఆశించ వచ్చన్నారు. ఉద్యానవన పంటలకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తుందని, అలాంటి వివరాలను సంబంధిత శాఖల అధికారులను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఉద్యానవన పంటలను పండిస్తున్న రైతుల సమస్యలను తెలుసుకోవడానికి అదేవిధంగా రైతుల సూచనలను పరిగణలోకి తీసుకొని రైతులకు కావలసిన అవసరాలు తెలుసుకునేందుకు అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పూలు, కూరగాయలు, పండ్ల తోటల సాగుతో పాటు ఆయిల్ ఫామ్ పంటలు వేసుకునేందుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. రైతులు వివిధ పంటలు వేసిన క్రమంలో అధిక దిగుబడులు రావడానికి వ్యవసాయ శాస్త్రజ్ఞులచే శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. చిన్న సన్నకారు రైతులను కూడా గుర్తించి సబ్సిడీలు అందజేసి ఆర్థికంగా బలపడేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ముందుకు వస్తే నర్సరీల ఏర్పాటుకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు మార్కెటింగ్ చేసుకునేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ స్థలానికి కేటాయించలేని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, మార్కెటింగ్, రైతు బజార్ సమస్యలను పరిష్కరిస్తానని రైతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులకు నాణ్యమైన వంగడాలు అందించేలా అదేవిధంగా ఏఏ సమయాల్లో పంటలకు ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడి అధిక దిగుబడులు పొందే విధంగా ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కొత్త గడి, ఎర్రవల్లి, మదనపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఉద్యానవన పంటలను అధికారులు, రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వికారాబాద్‌లో గల పట్టుదార పరిశ్రమ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, ఆర్టీఏ సభ్యులు జాఫర్, సర్పంచులు సయ్యద్ రబ్బాన్, బిల్లపాటి విజయలక్ష్మి, పట్టు పరిశ్రమ ఎడి నాగరత్న, ఉద్యానవన అధికారులు కమల, డాక్టర్ సురేంద్ర నాథ్, యమున తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ గురుకులాల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

### పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే వారు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో గురుకుల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ తో పాటు, 6, 7, 8 తరగతుల్లో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అడ్మిషన్లకు సంబంధించి గడువులోపు దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్, తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ కో ఆర్డినేటర్ ఎం.జె. అరుణ కుమారి, గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమాయక మహిళలే లక్ష్యంగా..

- బంగారం దొంగిలిస్తున్న అంతర్ జిల్లా ముఠా అరెస్ట్
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా అమాయక మహిళలే లక్ష్యంగా చేసుకొని వారి దృష్టి మరల్చి బంగారం దొంగిలిస్తున్న ముగ్గురు పాత నేరస్తుల ముఠాను జిల్లా సిసిఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వికారాబాద్ జిల్లా పరిధిలోని ధారూర్, వికారాబాద్ టౌన్, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుసగా మహిళలను మోసం చేసి బంగారం దొంగిలించిన ఘటనలు నమోదు కావడంతో, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఈ కేసులను సీరియస్‌గా పరిగణించారు. నిందితులను తక్షణమే పట్టుకోవాలని జిల్లా సీసీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్ ఆధ్వర్యంలోని బృందం రంగంలోకి ప్రవేశించడం జరిగింది. సీసీటీవీ ఫుటేజీలు, టెక్నికల్ ఆధారాలు, నేరం జరిగిన తీరును విశ్లేషించి, పక్కా సమాచారంతో ముగ్గురు మహిళా నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఎ -1) వేముల లక్ష్మి భర్త వేముల నాగేశ్వరా రావు, రామ రావు నగర్, నియర్: స్కూల్, బోరబండ, బాలానగర్ ఎ -2) చెల్లా నర్సమ్మ భర్త చెల్లా వెంకటేష్, ఆర్/ఓ ఇంటి నంబర్. 8-19, దంగా ఖలీజ్ ఖాన్, కిస్మాతపురం, రాజేంద్ర నగర్, కేవీ రంగా రెడ్డి. ఎ -3) బండారి అనిత భర్త లేట్. బండారి గిరి, శివ శంకర్ కాలనీ, ఎల్లమ్మ టెంపుల్, ఫతేనగర్, బాలానగర్, సనత్ నగర్ చెందిన వీరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరు కేవలం వికారాబాద్ జిల్లాలోనే కాకుండా నారాయణపేట జిల్లాలోని మద్దూర్, కోస్గి, నరసనపేట టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ, గతంలో సైబరాబాద్, హైదరాబాద్, నిజామాబాద్, రాచకొండ జగిత్యాల జిల్లాల్లో సుమారు 28 కేసుల్లో నిందితులుగా ఉన్నారని తెలిపారు.

### నేరం చేసే విధానం

ఈ ముఠా ప్రధానంగా ఒంటరిగా ఉన్న, వయసు పైబడిన అమాయక మహిళలనే టార్గెట్ చేస్తారు. వీరి మోసం చేసే పద్ధతి ఈ విధంగా ఉంటుంది: నకిలీ బంగారం ఏరా వేసి రద్దీగా ఉండే మార్కెట్లు, నిర్మానుష్య ప్రదేశాల్లో మహిళలను ఎంచుకుంటారు. వారి ముందు నకిలీ బంగారు బిస్కెట్లు, రాడ్లు లేదా బంగారు రంగు పూసిన రాళ్లను పడవేస్తారు. తమకు దొరికినట్లు నటిస్తారు. మాకు బంగారం దొరికిందని దీనిని మనం పంచుకుందాం అని బాధితురాలిని నమ్మించి మాటల్లో పెడతారు. ఆ నకిలీ బంగారాన్ని బాధితురాలికి ఇచ్చి, ఆమె మెడలో ఉన్న అసలైన బంగారు గొలుసులు, కమ్మలు తీసుకుంటారు. కొన్ని సందర్భాల్లో బాధితురాలిని మాటల్లో పెట్టి, నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి మత్తు మందు ప్రయోగించి స్పృహ కోల్పోయాక బంగారం దొంగిలిస్తారు.

### జిల్లాలో జరిగిన ప్రధాన సంఘటనలు :

ధారూర్ లో 2025 సంవత్సరం నవంబర్ నెల 22వ తేదీన కంది లక్ష్మమ్మ అనే మహిళ కూరగాయల మార్కెట్ వద్ద ఉండగా, ఆమెకు నకిలీ బంగారు రాడ్ చూపించి, ఆమె మెడలోని 1.8 తులాల బంగారం (గొలుసు, కమ్మలు, మ్యాట్నిలు) కాజేసి మోసం చేశారు. వికారాబాద్ లో 2025 నవంబర్ నెల 30వ తేదీన బాసుపల్లి సత్యమ్మను సుబాష్ నగర్ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి బంగారు రాయి లాంటి వస్తువు చూపించి, ఆమెకు తెలియకుండానే మత్తు మందు ప్రయోగించి 2 తులాల గొలుసును దొంగిలించారు. పరిగి లో ఈనెల 5వ తేదీన పోమల ఈశ్వరమ్మను వెంబడించి, రోడ్డుపై పర్సు దొరికినట్లు నాటకమాడి అందులో 5 తులాల బంగారం ఉందని నమ్మించారు. ఆ నకిలీ బిస్కెట్ ఆమెకు ఇచ్చి, ఆమె వద్ద ఉన్న 1 తులం గొలుసు, 3 గ్రాముల కమ్మలు తీసుకొని ఉడాయించారని తెలిపారు. అపరిచితులు ఎవరైనా బంగారం దొరికిందని చెప్పినా మాయమాటలు చెప్పి దగ్గరకు వచ్చినా నమ్మవద్దని, ముఖ్యంగా మహిళలు మార్కెట్లు, ప్రయాణాల్లో ఉన్నప్పుడు అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి. అనుమానం వస్తే వెంటనే డయల్ 100 కి, దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని కోరారు. 8 తులాల 8 గ్రాముల బంగారము,50 తులాల వెండి, మూడు సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# బాలానగర్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

## రోడ్డు ప్రమాదాలతో రెండు కుటుంబాలు ఛిన్నాభిన్నం: డీసీపీ రితీరాజ్

**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ప్రజల్లో అవగాహన పెంచేందుకు బాలానగర్ పోలీసులు వినూత్న అవగాహనా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్‌లో బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ రాజు ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్ యాజమాన్యం సహకారంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీసీపీ రితీరాజ్ వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత సమాజ స్థాపనే 'అరైవ్ అలైవ్' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఏటా సుమారు 3,000 ప్రమాదాలు జరుగుతుండగా, దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రాణాలు తీస్తున్నాయని ఆమె స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఉపేక్షించేది లేదని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల లక్ష్యం జరిమానాలు విధించడం కాదు, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నదే మా తపన ఈ 'అరైవ్ అలైవ్' సందేశం ప్రతి ఇంటికీ చేరాలి అని డీసీపీ రితీరాజ్ తెలిపారు. ఈ సదస్సులో కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్, లా అండ్ ఆర్డర్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీను బాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ హరినాథ్, బాలానగర్ ఆర్ఐ నాగమణి, స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధిలో రాజీ పడేది లేదు

## ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** గ్రామ సమస్యలను పరిష్కరించడంలో,గ్రామాభివృధిలో రాజీ పడే ప్రసక్తే లేదని కూసుమంచి ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో గల లిఫ్ట్ బావి వద్ద చెత్తా చెదారం, వ్యర్థాలతో నిలువ ఉండి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి.మంగళవారం పంచాయతీ కార్యదర్శి నీరజతో కలిసి లిఫ్ట్ బావిని పరిశీలించిన ఆయన జేసీబీ సాయంతో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, ఆనుకుని ఉన్న డ్రెయినేజీని శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో గ్రామంలోని వీధులన్నీ శుభ్రం చేయించి, సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన మురుగును తొలగిస్తామని తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృధి చేస్తామని చెప్పారు. జిల్లాలో కూసుమంచిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం, గ్రామ ప్రజల తోడ్పాటుతో ముందుకెళ్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

## మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ : ఈయూ చీఫ్

**ఈయూ :** భారత్–ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఆ డీల్ దాదాపు ఖరారయ్యే దశలో ఉంది. దీనిని ఉద్దేశించి యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ ఒప్పందం దిశగా ఇంకా చేయాల్సిన పని ఉంది. మనం చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయని స్తున్నాం. కొందరు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పిలుస్తారు. దీనివల్ల కోట్లాది మంది ప్రజలకు వస్తువులు, సేవలు ఎగుమతి–దిగుమతి చేసుకొనే సౌలభ్యం కలుగుతుంది. ఇది ప్రపంచ జీడీపీలో 25శాతానికి సమానం" అని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఉర్సులా వెల్లడించారు.వచ్చే వారం ఆమె భారత్‌లో పర్యటించే అవకాశాలు ఉన్నాయి. గ్రీన్‌లాండ్ విషయంలో తమ పెద్దన్న అమెరికాతో ఐరోపా దేశాలకు విభేదాలు తలెత్తాయి. నాటో మిత్ర దేశాలని కూడా చూడకుండా ట్రంప్ సుంకాలు విధించారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని 7 దేశాలు ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్, నార్వే, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, బ్రిటన్ (ఈయూ సభ్యదేశం కాదు) పై ట్రంప్ 10 శాతం అదనపు సుంకాలను ప్రకటించారు. ఇవి ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. అప్పటికీ దిగిరాకపోతే జూన్ నుంచి ఆ సుంకాలను 25శాతానికి పెంచుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఉర్సులా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలు

- పోచారంలో పని చేయని కూలీలకు వేతనం చెల్లింపు
- పని చేసిన కూలీల సొమ్ము పక్కదారి పట్టింపు
- అవకతవకల పై గ్రామసభలో నిలదీత
- విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వంద రోజులు పాటుగా కనీస వేతనంతో ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో నాటి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అక్రమాలకు అడ్డాగా మారింది.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువ అన్నట్లుగా సాక్షాత్తూ ఉపాధి హామీ పనులను పర్యవేక్షణ చేయాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్ సరికొత్త రీతిలో అక్రమాలకి తెరలేపాడు.కూసుమంచి మండలంలోని పోచారం గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాతికింది యాదగిరి ఉపాధి హామీ పనిలో భాగంగా క్షేత్రస్థాయిలో పనికి హాజరుకాని, కనీసం పని ప్రదేశం కూడా తెలియని కొందరు వ్యక్తులకు పనికి హాజరైనట్లుగా మస్టర్ వేశారని గ్రామస్తులు ఆరోపించారు.ఉపాధి హామీ పథకం కింద గ్రామంలోని సలవాది రాములు అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో బావి నిర్మాణం(బావి తవ్వకం) పనులు మంజూరయ్యాయి. ఈ బావి తవ్వకం పనులకి సంబంధించి ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన కొందరు వ్యక్తులకు పని చేయకుండానే మస్టర్ వేసి లక్షల రూపాయల ప్రజా ధనాన్ని పక్కదారి పట్టించారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం నిర్వహించిన గ్రామసభలో సదరు ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరిని నిలదీశారు.

### ఉపాధి హామీ కూలీలకు మొండి చేయి..!

గతేడాది మార్చి,ఏప్రిల్ నెలల్లో బావి తవ్వకం పనుల్లో పాల్గొని ఎర్రని ఎండలో శ్రమించిన కొందరు ఉపాధి హామీ కూలీలకు మొండి చేయి ఎదురైంది.తొమ్మిది నెలలు గడుస్తున్నా ఉపాధి హామీ పని తాలుకు డబ్బులు ఖాతాలో జామకాలేదు.దీంతో అనేక సార్లు ఫీల్డ్ అసిస్టెంట్‌ను కూలీలు సంప్రదిస్తే రేపు మాపు అంటూ కాలయాపన చేశారని తెలిపారు.బ్యాంకు ఖాతా,పోస్ట్ ఆఫీసు ఖాతా అంటూ కూలీలను మాయ మాటలతో నమ్మించి నట్టేటా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు.అనుమానం వచ్చి ఉపాధి హామీ కార్యాలయంలో పని చేసిన రోజులకు సంబంధించిన వివరాలను ఆరా తీయగా పని చేసిన కొందరి కూలీలకి కాకుండా,పని చేయని కూలీలకు సైతం ఫీల్డ్ అసిస్టెంట్ మస్టర్ వేసి కేంద్ర ప్రభుత్వం నిధులను కాజేశారన్న విషయం బట్టబయలైందని వెల్లడించారు.కాగా ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ అక్రమాల పై విచారణ చేపట్టి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి రాంబాబు కి వినతి పత్రం అందజేశారు.అదే విధంగా ప్రజావాణి లో సైతం ఫిర్యాదు చేసినట్లుగా బాధితులు తెలిపారు.

### విచారణ చేపడతాం : కార్యదర్శి రాంబాబు

ఫీల్డ్ అసిస్టెంట్ పై వచ్చిన అక్రమాల ఆరోపణల పై కార్యదర్శి రాంబాబును ఆదాబ్ హైదరాబాద్ చరవాణిలో వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం విచారణ చేపట్టి తుదపరి నివేదికను అందజేస్తామని తెలిపారు.

### ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించాలి

#### బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



పేదలకి జీవనోపాధి కల్పించేందుకు కేంద్రం ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడి,కూలీల పొట్ట కొట్టిన ఫీల్డ్ అసిస్టెంట్ పై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి విధుల నుండి తొలగించాలని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ అక్రమాల పై డీఆర్డిఏ పిడి,జిల్లా కలెక్టర్ కి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామన్నారు.

# వైన్, షాంపైన్‌పై 200 శాతం టారిఫ్‌లు

## ఫ్రాన్స్‌ను బెదిరించిన ట్రంప్



**యూఎస్ :** మిత్రుడు, శత్రువు అనే తేడా లేకుండా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులకు పాల్పడుతున్నారు. తను అనుకున్నది సాధించుకునేందుకు టారిఫ్‌లను ఆయుధంగా వాడుతున్నారు. తాజాగా ఫ్రాన్స్‌పై 200 శాతం టారిఫ్‌లు వేస్తానని బెదిరించారు. గాజా శాంతిమండలిలో చేరాలన్న ట్రంప్ ఆహ్వానాన్ని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తిరస్కరించడం.. ట్రంప్ ఆగ్రహానికి కారణమైంది. దాంతో ఫ్రాన్స్ వైన్, షాంపైన్ దిగుమతులపై ఈ టారిఫ్‌లు ఉంటాయని మీడియాతో మాట్లాడారు. "నేను ఆయన (మెక్రాన్‌ను ఉద్దేశించి) వైన్లు, షాంపైన్లపై 200 శాతం టారిఫ్‌లు విధిస్తాను. అప్పుడు ఆయన తప్పక శాంతిమండలిలో చేరతారు. అయితే ఇప్పుడు ఆయన చేరాల్సిన అవసరం లేదు" అని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. అలాగే మెక్రాన్ నుంచి వచ్చిన ప్రైవేట్ మెసేజ్‌ను షేర్ చేశారు. "ఇరాన్, సిరియా విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నాం. కానీ గ్రీన్‌లాండ్ విషయంలో మీరు ఏం చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. దావోస్‌లో సమావేశం అనంతరం పారిస్‌లో జీ7 సమావేశం ఏర్పాటుచేస్తాను. మీరు యూఎస్‌కు వెళ్లడానికి ముందు ఇద్దరం కలిసి డిన్నర్ చేద్దాం" అని మెక్రాన్ తన సందేశంలో పేర్కొన్నట్టుగా ఉంది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు ఉద్దేశించిన మండలిలో భాగం పంచుకోవాలని భారత్ సహా కొన్ని దేశాలను అమెరికా అధ్యక్షుడు, ఆ మండలి ఛైర్మన్ డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానించిన సంగతి తెలిసిందే. గాజా పునరాభివృద్ధికి నిధుల సమీకరణ, పాలన పర్యవేక్షణకు మండలిని తొలుత ఉద్దేశించారు. గాజాలో ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణ రెండోదశలో భాగంగా దీనిని తెరపైకి తెచ్చారు. ఈ ఆహ్వానాన్ని మెక్రాన్ తిరస్కరించారు. మరోవైపు.. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని దేశాలపై 10శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. దీనిపై ఫ్రాన్స్ అధ్యక్షుడు స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులకు లొంగబోమని స్పష్టం చేశారు. అలాగే తమ ఐరోపా యూనియన్‌కు చెందిన ట్రేడ్ బజూకను తొలిసారి ఉపయోగించేందుకు సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ నుంచి 200 శాతం సుంకాల హెచ్చరిక వచ్చింది.

# ఒక్కో పోస్టింగ్‌కు రూ.కోటి లంచం

## బదిలీల్లో రూ.366కోట్ల కుంభకోణం




**న్యూఢిల్లీ :** కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లయ్ విభాగంలో రూ.366 కోట్ల మేర అవినీతి చోటుచేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా మరికొన్ని వివరాలు వెల్లడించింది. ఈ విభాగంలో సిబ్బంది బదిలీల సందర్భంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది. ఒక్కో పోస్ట్‌కు రూ.7లక్షల నుంచి రూ.కోటి వరకు లంచాలు తీసుకున్నారంటూ తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాసింది. 340 మంది అధికారుల బదిలీలు–పోస్టింగ్‌కు సంబంధించిన వ్యవహారంలో పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది. ఈ లంచం డబ్బును రియల్ ఎస్టేట్, విదేశాల్లో ఆస్తుల కొనుగోలు, గోల్డ్ బులియన్‌లో పెట్టుబడుల కోసం ఉపయోగించినట్లు లేఖలో ప్రస్తావించింది. 2025 ఏప్రిల్‌లో బ్యాంకు మోసం కేసులో దర్యాప్తు సందర్భంగా ఈ అవకతవకలు బయటకువచ్చాయని వెల్లడించింది. ఈ క్రమంలో తమిళనాడు మంత్రి కె ఎన్ నెహ్రూ, ఆయనతో సంబంధం ఉన్న కొందరి పేర్లు వెలుగులోకి వచ్చాయి. లంచాలు తీసుకునే సమయంలో జరిగిన వాట్సప్ చాట్స్, కొన్ని పత్రాలు, ఫొటోలను స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా రాసిన లేఖలో పేర్కొంది. మంత్రి, ఇతరులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈడీ చెన్నై జోనల్ ఆఫీస్ నుంచి చీఫ్ సెక్రటరీ, డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్‌కు లేఖలు వెళ్లాయి. గతంలోనూ ఈ అవినీతి వ్యవహారంలో మంత్రి పేరును ప్రస్తావిస్తూ తమిళనాడు ప్రభుత్వానికి ఈడీ లేఖలు రాసింది. అయితే తనపై వచ్చిన ఆరోపణలను మంత్రి తోసిపుచ్చారు. ఈ ఆరోపణలను తాను చట్టబద్ధంగా ఎదుర్కొంటానని వెల్లడించారు.

## రోడ్లు, నీళ్లు చంపేస్తుంటే..

# ఎవరు జవాబుదారీ?

## నోయిడా టెకీ మరణంపై రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** ఉత్తర్‌ప్రదేశ్ నోయిడాలో నీటిగుంతలో పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి యువరాజ్ మెహతా మరణించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే ఆ ఘటన చోటుచేసుకుందని ఆరోపించారు. ఇటీవల ఇండోర్‌లో చోటుచేసుకున్న కలుషిత నీటి మరణాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. సరైన జవాబుదారీతనం లేకపోవడంవల్లే దేశంలో పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "రోడ్లు.. నీళ్లు.. అగ్నిప్రమాదాలు ప్రాణాలు తీస్తున్నాయి. వంతెనలు, కాలుష్యం, అవినీతి.. ఇలా అనేక కారణాలతో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. పట్టణాల్లో ఇలాంటి ఘటనలకు నిధులు, సాంకేతికత, పరిష్కారం లేకపోవడం కారణం కాదు. సరైన సమయంలో ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడమే అసలైన సమస్య. ప్రభుత్వ పట్టింపు లేని చర్యలే ఈ మరణాలకు కారణం" అని మండిపడ్డారు. ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తోన్న యువరాజ్ గతవారం విధులు ముగించుకొని ఇంటికి తిరిగొస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. నోయిడాలోని సెక్టార్–150లోని ఏటీఎస్ లే గ్రాండియోస్ కూడలి వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి మురుగుకాలువ గోడను ఢీకొట్టి పక్కనే ఉన్న నీటి గుంతలో పడింది. ఊపిరాడక ఆ టెకీ ప్రాణాలు కోల్పోయారు. ఈ నీటి గుంత గురించి గతంలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా.. ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆరోపించారు.



# కోర్టు ధిక్కారమే..

## మేనకా గాంధీ విమర్శలపై సుప్రీం సీరియస్

**న్యూఢిల్లీ :** కేంద్ర మాజీ మంత్రి మేనకా గాంధీపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వీధి శునకాలపై ఇచ్చిన తీర్పుపై మేనకా చేసిన విమర్శలను తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆమె కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని అభిప్రాయపడింది. వీధి శునకాల అంశంపై నేడు మరోసారి విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం.. ఎటువంటి ఆలోచన లేకుండా కేంద్ర మాజీ మంత్రి అందరిపై అన్ని రకాల వ్యాఖ్యలు చేశారని మండిపడింది. "కోర్టు ఆచితూచి వ్యవహరించాలని మీరు చెబుతున్నారు. కానీ, మీ క్లయింటు (మేనకా గాంధీ) ఎటువంటి వ్యాఖ్యలు చేశారో అడిగారా? ఆమె పాడ్‌క్యాస్ట్‌ను విన్నారా? ఆలోచన లేకుండా ప్రతి ఒక్కరిపై అన్ని రకాల వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో ఆమె తీరు గమనించారా?" అని మేనకా గాంధీ తరఫున సీనియర్ అడ్వేకేట్ రాజు రామచంద్రన్‌ను సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఆమె మాటలు కోర్టు ధిక్కారమే అయినప్పటికీ న్యాయస్థానం ఔన్నత్యం దృష్ట్యా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంది. వీధి శునకాల సమస్యను కట్టడిచేసేందుకు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఆమె ఎంత బడ్జెట్ కేటాయించారని ఈ సందర్భంగా పిటిషనర్‌ను జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. శునకాలకు ఆహారం పెట్టేవారిని జవాబుదారీ చేయాలని తేలిగ్గా న్యాయస్థానం వ్యాఖ్యానించలేదని, సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అలా చెప్పామన్నారు.

# దేశం కోసం బుల్లెట్లు ఎదుర్కొన్నాం : ఫారూక్ అబ్దుల్లా




**న్యూఢిల్లీ :** దేశం కోసం తాము బుల్లెట్లను ఎదుర్కొన్నామని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా చెప్పారు. అవసరమైతే మరోసారి ఎదురు నిలబడతా మన్నారు. జమ్మూకశ్మీర్‌ను మళ్లీ విభజించాలనే డిమాండ్లను తప్పుపట్టారు. వాటిని మూర్ఖత్వంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో లద్దాఖ్ తిరిగి జమ్మూకశ్మీర్‌లో విలీనం కావొచ్చన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమం సందర్భంగా మీడియాతో ఈమేరకు మాట్లాడారు. ఎన్‌సీ, పీడీపీలు జమ్మూకశ్మీర్‌లో రాళ్లదాడులు, ఉగ్రవాదాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని భాజపా చేసిన ఆరోపణలను ఫరూక్ అబ్దుల్లా ఖండించారు. "అలజడులు సృష్టించాలనుకుంటున్నది వారే.. మేం కాదు. దేశ సమగ్రతకు మేం బుల్లెట్లు ఎదుర్కొన్నాం. అవసరమైతే మరోసారి సిద్ధమే" అని అన్నారు. జమ్మూకశ్మీర్ నుంచి జమ్మూను విడదీసి రాష్ట్ర హోదా ఇవ్వాలంటూ వస్తున్న డిమాండ్లపై స్పందిస్తూ.. తమ పార్టీ ఎప్పుడూ అలాంటి ఆలోచనలు చేయలేదని తెలిపారు. గతంలో లద్దాఖ్‌ను విడగొట్టారని, దాని వల్ల ఏం ప్రయోజనం కలిగిందని ప్రశ్నించారు. ఏదో ఒక రోజు లద్దాఖ్ తిరిగి జమ్మూకశ్మీర్‌లో కలుస్తుందన్నారు. స్థానికంగా కొత్త జిల్లాల ఏర్పాటు అనవసరమని చెప్పారు. పాకిస్థాన్‌తో భారత్ చర్చలు జరపాలా? వద్దా? అనే అంశంపై స్పందిస్తూ.. మీడియాకు 'పాకిస్థాన్ ఫోబియా' ఉందని ఆరోపించారు. పొరుగు దేశాలను మార్చలేమని గతంలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు.

# ఫోన్‌పే ఐపీఓకు సెబీ గ్రీన్ సిగ్నల్

వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే పబ్లిక్ ఇష్యూకు మార్గం సుగమం అయ్యింది. ఈ ఐపీఓకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి ఆమోదం లభించింది. సెబీ సూచించిన మార్పులు చేర్పులకు అనుగుణంగా అప్‌డేటెడ్ డీహెచ్‌ఆర్‌పీని ఫోన్‌పే త్వరలో సమర్పించనుంది. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఐపీఓ త్వరలోనే పట్టాలెక్కనుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఫోన్‌పే ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. ప్రస్తుత వాటాదారులు తమ వాటాలను పబ్లిక్ ఇష్యూ ద్వారా విక్రయించునున్నారు. ఫ్రెష్ ఇష్యూ ఉండబోదని తెలుస్తోంది. అంటే కంపెనీకి పబ్లిక్ ఇష్యూ ద్వారా ఎలాంటి నిధులూ రావన్నమాట. ప్రస్తుతం డిజిటల్ పేమెంట్ మార్కెట్‌లో ఫోన్‌పేదే హవా. మొత్తం యూపీఐ లావాదేవీల్లో 45 శాతం ఈ యాప్ ద్వారానే జరుగుతున్నాయి. 2025 డిసెంబర్‌లో మొత్తం 9.8 బిలియన్ లావాదేవీలను ప్రాసెస్ చేసిందని ఎన్‌పీసీఐ డేటా చెబుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.7115 కోట్ల ఆదాయం పొందింది. ఐపీఓ సైజ్, ధరల శ్రేణి వంటి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ఐపీఓ సుమారు రూ.12వేల కోట్లు ఉంటుందని అంచనా.






# 9లక్షల కోట్లు ఆవిరి

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి. ఈ క్రమంలోనే సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. మదుపర్ల సంపద దాదాపు ఒక్కరోజులోనే రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9.46 లక్షల కోట్లు క్షీణించి రూ.455.7 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,207.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,246.18) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,010.58 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1065.71 పాయింట్ల నష్టంతో 82,180.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 353 పాయింట్ల నష్టంతో 25,232.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా మిగిలిన స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ఎటెర్నల్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండిగో, ట్రెంట్ ప్రధానంగా నష్టపోయాయి.



# కమలిని ఔట్..

## ముంబయి ఇండియన్స్‌లోకి వైష్ణవి శర్మ

ముంబయి ఇండియన్స్ వికెట్ కీపర్ జి. కమలిని గాయం కారణంగా డబ్ల్యూపీఎల్ 2026 లో మిగిలిన అన్ని మ్యాచ్‌లకు దూరమైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ముంబయి ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో కమలినికి తుది జట్టులో అవకాశం దక్కగా.. 75 పరుగులు మాత్రమే చేసింది. కమలిని స్థానాన్ని ముంబయి ఇండియన్స్ లెగ్ స్పిన్నర్ వైష్ణవి శర్మతో భర్తీ చేసింది. భారత్ 2025 ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను సాధించడంలో వైష్ణవి కీలకపాత్ర పోషించింది. ఆరు ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లు పడగొట్టి టోర్నీలో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచింది. ఓ మ్యాచ్‌లో ఐదే రన్స్ ఇచ్చి ఐదు వికెట్లతో సంచలన ప్రదర్శన చేసింది. ఇటీవల శ్రీలంకతో టీ20 సిరీస్‌లో భారత్ తరఫున అరంగేట్రం చేసిన వైష్ణవి.. త్వరలో ఆస్ట్రేలియాతో వన్డే టూర్‌కు ఎంపికైంది. ఇక, ముంబయి ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో రెండింట విజయం సాధించి పాయింట్ల పట్టికలో సెకండ్ ప్లేస్‌లో ఉంది. యూపీ వారియర్స్‌తో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన ముంబయి.. మంగళవారం దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించి మళ్లీ గెలుపు బాట పట్టాలని చూస్తోంది.



# ‘సర్’ విచారణకు హాజరైన క్రికెటర్ షమీ

పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పలువురు ప్రముఖులకు ఎన్నికల అధికారుల నుంచి నోటీసులు అందిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రముఖ క్రికెటర్ మహ్మద్ షమీకి కూడా తాకీదులు అందాయి. దీంతో కోల్‌కతాలోని బిక్రంగఢ్ ప్రాంతంలోని ఓ పాఠశాలలో ఎన్నికల సంఘం అధికారుల ముందు హాజరైన ఆయన.. సంబంధిత డాక్యుమెంట్లను అందజేశారు. ఎస్ఐఆర్ దరఖాస్తులో మహ్మద్ షమీ పేర్కొన్న వివరాల్లో కొన్ని చోట్ల వ్యత్యాసాలు కనిపించాయని, అందుకే విచారణకు హాజరుకావాలని ఆయనకు నోటీసులు ఇచ్చినట్లు ఈసీకి చెందిన సీనియర్ అధికారులు పేర్కొన్నారు. ఇదివరకే ఓసారి నోటీసులు ఇచ్చినప్పటికీ.. క్రికెట్ మ్యాచ్ కారణంగా మరోసారి అవకాశం ఇచ్చామని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మహ్మద్ షమీ.. క్రికెట్ కోసం కోల్‌కతాకు మకాం మార్చాడు. ఈ క్రమంలో నగరంలోని 93వ వార్డులో ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ వార్డు రాస్‌బిహారీ అసెంబ్లీ స్థానం పరిధిలోకి వస్తుంది.

# కోహ్లీ, రోహిత్‌లకు షాక్..

## సెంట్రల్ కాంట్రాక్టుల్లో ‘బి గ్రేడ్’..?



స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు బీసీసీఐ షాక్ ఇవ్వనుందని సమాచారం. సెంట్రల్ కాంట్రాక్ట్ సిస్టమ్‌లో భారీ మార్పులు చేయడానికి బీసీసీఐ సిద్ధమైంది. ఈ క్రమంలో ‘ఏ ప్లస్’ కేటగిరీని పూర్తిగా తొలగించి మూడు కేటగిరీలను ఉంచాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ప్రతిపాదించింది. దీనికి బోర్డు ఆమోదం తెలిపితే కోహ్లీ, రోహిత్‌పై ఎక్కువ ప్రభావం పడుతుంది. టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న రో-కోను ‘బి’ గ్రేడ్‌లోకి మార్చే అవకాశముందని బీసీసీఐ వర్గాల సమాచారం. అపెక్స్ కౌన్సిల్ తదుపరి సమావేశంలో తాజా ప్రతిపాదనలపై చర్చించే ఛాన్సుంది. ఆటగాళ్ల స్థాయి, వారు చేస్తున్న ప్రదర్శనను బట్టి బీసీసీఐ ఏటా సెంట్రల్ కాంట్రాక్ట్‌లను ప్రకటిస్తుంది. ప్రస్తుతం ‘ఏ ప్లస్’ కేటగిరీలో కోహ్లీ, రోహిత్, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.7 కోట్లు చెల్లిస్తారు. ‘ఏ’ గ్రేడ్‌లో ఉన్నవారికి రూ.5 కోట్లు, ‘బి’ గ్రేడ్‌లో ఉన్నవారికి రూ.3 కోట్లు, ‘సి’ గ్రేడ్‌లో ఉన్న ప్లేయర్లకు రూ.కోటి చొప్పున బీసీసీఐ చెల్లిస్తుంది.


# జడేజా.. కోహ్లీని చూసి నేర్చుకో

## అశ్విన్ కీలక సూచన



సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా వన్డేల్లో కొంతకాలంగా ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. ఇటీవల న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో జడ్డూ ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయాడు. దీంతో 50 ఓవర్ల ఫార్మాట్‌లో అతడి కెరీర్ ముగిసినట్లేనని పలువురు క్రికెట్ పండితులు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో జడేజా గురించి అతని మాజీ సహచరుడు రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బౌలింగ్‌లో కొత్తగా ప్రయత్నించాలని తాను చాలాసార్లు జడేజాకు చెప్పానని పేర్కొన్నాడు. అయితే, జడ్డూకు సర్దిచెప్పడం చాలా కష్టమన్న అశ్విన్.. ఈ విషయంలో కోహ్లీని చూసి అతడు నేర్చుకోవాలని వ్యాఖ్యానించాడు. ‘జడేజాకు ప్రత్యేకమైన బలాలు ఉన్నాయి. వాటినే అనుసరిస్తూ బౌలింగ్ చేస్తాడు. కానీ ఒక స్నేహితుడిగా నేను జడేజాకు చెబుతూనే ఉంటాను. భిన్నంగా ప్రయత్నిస్తే ఏమవుతుంది? బిషన్ సింగ్ బేడీ, మణిందర్ సింగ్ లేదా మిచెల్ శాంట్నర్‌లా కొత్తగా బౌలింగ్ చేయమని ఇదివరకే చెప్పా. కొత్త విధానంలో విఫలమైతే జట్టు నుంచి బయటకు పంపిస్తారు. కానీ, నువ్వు మొండిగా ఉండి పాత పంథాలోనే బౌలింగ్ చేస్తూ విఫలమైనా కూడా టీమ్ నుంచి తప్పిస్తారు. కాబట్టి.. కొత్తగా ప్రయత్నించి బాగా రాణిస్తే పరిస్థితిలో మార్పు వస్తుంది. అతిగా ఆలోచించి ఏదైనా ప్రతికూలంగా జరుగుతుందని భావించే బదులు సానుకూలం గా ఆలోచించాలి. జడేజా బౌలింగ్‌ను 4-5 ఏళ్లుగా గమనిస్తున్నాను. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు అతను క్యారమ్ బాల్ ప్రయత్నిస్తాడు. కానీ, మ్యాచ్‌లో ఆ అస్త్రాన్ని సంధించడు. చాలాకాలంగా తనకు సక్సెస్‌ను తెచ్చిపెట్టిన బలాలనే నమ్ముతాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జడేజా తన కెరీర్‌ను కాపాడుకోవాలంటే విరాట్ కోహ్లీని చూసి నేర్చుకోవాలి. అతను ఏమాత్రం కంగారు పడకుండా స్వేచ్ఛగా ఆడుతున్నా డు. అందుకే రాణిస్తున్నాడు’ అని అశ్విన్ పేర్కొన్నాడు. ఆ మధ్య ఫామ్ కోల్పోయిన కోహ్లీ.. తన ఆటలో మార్పులు చేసుకుని అదరగొడుతున్నాడు. అతను వన్డేల్లో గత 7 ఇన్నింగ్స్‌ల్లో 124, 23, 93, 65, 102, 135, 74 స్కోర్లు చేశాడు.

# మేం టీ20 ప్రపంచ కప్ బహిష్కరించం: పాకిస్థాన్



భారత్‌లో 2026 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడబోమని బంగ్లాదేశ్ బెట్టు చేస్తోన్న సంగతి తెలిసిందే. భద్రత కారణాలు, జాతీయ గౌరవాన్ని సాకుగా చూపుతూ కోల్‌కతా, ముంబయిలలో జరగాల్సిన తమ మ్యాచ్‌ల కోసం భారత్‌కు వచ్చేందుకు నిరాకరిస్తోంది. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా పాకిస్థాన్ కూడా ప్రపంచ కప్ మ్యాచ్‌లను బహిష్కరించాలని యోచిస్తున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వార్తలపై పాకిస్థాన్ తాజాగా స్పందించింది. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేసింది. భద్రతా కారణాలతో బంగ్లాదేశ్ మ్యాచ్‌లు ఆడొద్దని నిర్ణయించుకున్నా తాము టోర్నమెంట్‌ను బహిష్కరించబోమని వెల్లడించింది. ‘2025 ఆరంభంలో జరిగిన ఒప్పందం ప్రకారం మా మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో షెడ్యూల్ చేశారు. మేం టోర్నీ నుంచి ఎందుకు వైదొలగాలి? వివాదాన్ని మరింత పెద్దది చేయడానికి కొందరు ఇలాంటి విషయాలను తెరపైకి తెస్తున్నారు’ అని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వర్గాలు ఓ క్రీడా వెబ్‌సైట్‌కు వెల్లడించాయి.

### ఐసీసీ ఒత్తిడికి తలొగ్గం : బీసీబీ

భారత్‌లో పర్యటించేందుకు బంగ్లా నిరాకరిస్తే.. ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌ను ఆడించాలని ఐసీసీ భావిస్తున్నట్లు వార్తలొచ్చాయి. కానీ, ఈ విషయం గురించి ఐసీసీ తమకు అధికారిక సమాచారం అందించలేదని బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ అన్నారు. ‘ఒత్తిడి చేసి మమ్మల్ని భారత్‌లో మ్యాచ్‌లు ఆడించలేరు. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను ఆడిస్తామని ఐసీసీ మాకు అధికారికంగా సమాచారం ఇవ్వలేదు.’ అని నజ్రుల్ వివరించారు. మరోవైపు, ఐసీసీ తమతో ఇప్పటివరకు ఎలాంటి సంప్రదింపులు జరపలేదని స్కాట్లాండ్ పేర్కొంది.



# టయోటా నుంచి తొలి ఈవీ..

## సింగిల్ ఛార్జ్‌తో 543 కిలోమీటర్లు

ప్రముఖ కార్ల తయారీ కంపెనీ టయోటా కిర్లోస్కర్ మోటార్ దేశంలో తొలి విద్యుత్ కారును విడుదల చేసింది. అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా పేరిట దీన్ని లాంచ్ చేసింది. ప్రస్తుతం ఈవీలకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో మిడ్ సైజ్ ఎస్‌యూవీని దేశీయ మార్కెట్లోకి టయోటా లాంచ్ చేసింది. హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్, ఎంజీ జడ్ఎస్, మారుతీ సుజుకీ ఇ-విటారాకు ఈ కారు పోటీ ఇవ్వనుంది. టయోటా అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా రెండు బ్యాటరీ వేరియంట్లలో లభ్యమవుతుంది. అధిక బ్యాటరీ సామర్థ్యం కలిగిన వేరియంట్ సింగిల్ ఛార్జ్‌తో 543 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ పేర్కొంది. ఇందులో అమర్చిన మోటార్ 172 బీహెచ్‌పీ, 189 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. తక్కువ బ్యాటరీ సామర్థ్యం కలిగిన మోడల్‌లో అమర్చిన మోటార్ 142 బీహెచ్‌పీ, 189 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ధర వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. ఇది మారుతీ సుజకీ వ-విటారా రీబ్యాడ్జ్ వెర్షన్. కానీ, దీనికి టయోటా స్పెసిఫిక్ స్టైలింగ్ ఎలిమెంట్లు జోడించారు. ఎల్‌ఈడీ డీఆర్‌ఎల్స్, హెడ్‌ల్యాంప్‌లు, బంపర్‌లో మార్పులు చేశారు. సైడ్ ప్రొఫైల్‌లో పెద్దగా మార్పులు చేయలేదు. 18 అంగుళాల అల్లాయ్ వీల్స్ ఇచ్చారు. ఐదు మోనోటోన్, నాలుగు డ్యూయల్ టోన్ ఎక్స్‌టీరియర్ కలర్ ఆప్షన్లతో ఈ కారు లభ్యమవుతుంది. క్యాబిన్ లేఔట్ కూడా పెద్దగా మార్పు చేయలేదు. ముందువైపు 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 10.1 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఇచ్చారు. ఇది వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్ ప్లేకు సపోర్ట్ చేస్తుంది.



# డెలివరీ ఉద్యోగాలను గిగ్‌వర్క్‌గా చూడొద్దు

## స్విగ్గీ ఎగ్జిక్యూటివ్

ఫుడ్ డెలివరీ రంగంలో గిగ్ వర్క్ మోడల్ పదం తరచూ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో డెలివరీ జాబ్స్ గురించి ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ సీఈఓ రోహిత్ కపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాటిని గిగ్ వర్క్‌గా చూడొద్దన్నారు. జాబ్ మార్కెట్‌కు డెలివరీ పార్ట్‌నర్లు మూడో పిల్లర్‌గా ఉన్నారని పేర్కొన్నారు. దావోస్‌లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక సదస్సు వార్షిక సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు స్పందించారు. “గిగ్.. ఈ పదం ఫ్యాన్సీగా అనిపిస్తుంది కానీ దీనిని సౌకర్యవంతమైన ఉపాధి మార్గంగా చూడాలి. ఈ ఉద్యోగాలను నేను మూడో పిల్లర్‌గా భావిస్తాను. మొదటి పిల్లర్.. ఫార్మల్ ఎంప్లాయ్‌మెంట్. ఇదొక లాంగ్‌టర్మ్ జాబ్. రెండోది.. ఔత్సాహిక వ్యాపారం. అంటే చిన్నదో, పెద్దదో సొంతంగా పనిచేయడానికి ఎంచుకున్న మార్గం. ఇక ఈ డెలివరీ జాబ్స్.. జీవనోపాధిలో అత్యంత కీలకమని నేను భావిస్తున్నాను. గత ఏడాది ఒకానొకదశలో 25 లక్షల మంది స్విగ్గీ వేదికగా ఉపాధి పొందారు. ఈ లెక్కలు కేవలం మా వేదిక గురించే. ఇంకా ఈ రంగంలో వృద్ధికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ నేను చేసే అభ్యర్థన ఒక్కటే. ఫార్మల్ ఎంప్లాయ్‌మెంట్‌కు ఇది భిన్నం. ఆ ఉపాధి మార్గంలో ఉన్న నిబంధనలే ఇక్కడికి తీసుకువస్తే.. డెలివరీ జాబ్స్‌కున్న భిన్నమైన లక్షణాన్ని అణచివేసినట్లే అవుతుంది. ఈ ఉపాధి లక్షణాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ఈ డెలివరీ జాబ్ ఇలాగే ఉంటుందని గిరిగీసుకోలేం. ఈ పనిని కొందరు దీర్ఘకాలం చేయాలనుకుంటారు. మరికొందరు నెలలు మాత్రమే ఈ ఉద్యోగంలో ఉంటారు. విద్యార్థులు తమ ఖర్చుల కోసం, ఇంకొందరు అదనపు ఆదాయం కోసం దీనిని ఎంచుకుంటారు. ఈ ఫ్లెక్సిబుల్ విభాగంలోకి వచ్చేవారు చాలామంది ఉన్నారు” అని కపూర్ వెల్లడించారు.

# మారుతి తర్వాత సినిమాపై వార్తలు.. స్పందించిన టీమ్



దర్శకుడు మారుతి తర్వాత సినిమాపై కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. వరుణ్ తేజ్‌తో ఆయన సినిమా తీయనున్నారని వాటి సారాశం. తాజాగా ఈ వార్తలపై టీమ్ స్పందించింది. అవి రూమర్స్ మాత్రమేనని స్పష్టంచేసింది. ఆయన తర్వాత సినిమాపై త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తామని అప్పటివరకూ వేచి ఉండాలని సూచించింది. ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి చేసింది. మారుతి ఇటీవలే 'ది రాజాసాబ్'తో పలకరించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా ఆశించిన స్థాయిలో వాటిని అందుకోలేకపోయింది. దీంతో ఆయన తర్వాత ప్రాజెక్ట్‌పై ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. తాజాగా టీమ్ ప్రకటనతో వాటికి చెక్ పడింది. ప్రస్తుతం వరుణ్ తేజ్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో 'కొరియన్ కనకరాజు' చేస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా - కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. రితికా నాయక్ కథానాయిక. ఈ వేసవికి ప్రేక్షకుల ముందుకురానుంది.

# టికెట్ ధరల పెంపు ఉత్తర్వులపై హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్:** తెలంగాణలో సినిమా టికెట్ ధరల పెంపు ఉత్తర్వులపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఈ ఉత్తర్వులను 90 రోజుల ముందే ఇవ్వాలని రాష్ట్ర హోంశాఖను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రానికి టికెట్ ధరల పెంపు అంశంలో హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ కేసు నమోదైంది. టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను న్యాయవాది విజయ్ గోపాల్ హైకోర్టులో సవాల్ చేశారు. 'రాజాసాబ్' సినిమా టికెట్ ధరలపై ఈనెల 9న వాదనలు జరిగాయి. అయితే, 8వ తేదీ అర్ధరాత్రి 'రాజాసాబ్' మూవీ టికెట్ ధరలు, ప్రీమియర్‌కు (పలు చోట్ల) అనుమతి ఇస్తూ మెమో జారీ చేసింది. ఈ విషయాన్ని విజయ్ గోపాల్ హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అదే సమయంలో 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రానికి కూడా టికెట్ ధరలు పెంచుతూ 8వ తేదీనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. ఆ ఉత్తర్వులను మాత్రం ప్రభుత్వ న్యాయవాది (జీపీ) కోర్టు దృష్టికి తీసుకురాలేదన్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని జీపీని హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.



# మన శంకరవరప్రసాద్‌గారు.. సంక్రాంతి 'బాస్' బస్టర్

## అల్లు అర్జున్





'మన శంకరవరప్రసాద్‌గారు' ఈ సంక్రాంతికి వచ్చిన బ్లాక్‌బస్టర్ మాత్రమే కాదని, ఇది సంక్రాంతి 'బాస్' బస్టర్ అంటూ అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ కితాబిచ్చారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సందర్భంగా చిత్ర బృందానికి శుభాకాంక్షలు చెబుతూ అల్లు అర్జున్ స్పెషల్ పోస్ట్ పెట్టారు. "బాస్ ఈజ్ బ్యాక్.. నిజంగా ఇదొక అద్భుతం. మన మెగాస్టార్ చిరంజీవిగారిని ఇలా చూడటం చాలా సంతోషంగా ఉంది. వింటేజ్ వైబ్స్‌తో వెండితెర వెలిగిపోయింది. వెంకీమామ కూడా అదరగొట్టారు. వెంకీగౌడగా చాలా బాగా చేశారు. నయనతార అందంతో అలరించారు. ఇక కేథరిన్ చక్కగా నవ్వులు పంచింది. సినిమాలో చేసిన ప్రతి ఒక్కరూ తమ నటనతో మెప్పించారు. ముఖ్యంగా సంక్రాంతి స్టార్ బుల్లిరాజు (కొరికేత్తాను.. కొరికేత్తాను..) ఇక హుక్‌స్టెప్, మెగా విక్టరీ పాటలు విజిల్స్ వేసేలా ఉన్నాయి. భీమ్స్ సిసిరోలియో మీకు అభినందనలు. టెక్నికల్ టీమ్, నిర్మాతలు సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సినిమాను అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చారు. ఇక బ్లాక్ బస్టర్ మెషీన్ దర్శకుడు అనిల్ రావిపూడికి శుభాకాంక్షలు. 'సంక్రాంతికి వస్తారు.. హిట్ కొడతారు.. రిపీట్..''అని అల్లు అర్జున్ టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. బన్ని పోస్ట్‌కు నిర్మాత సాహు గారపాటి స్పందించారు. సినిమాపై తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ పోస్ట్ పెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇది తమకెంతో ఆనందంగా ఉందన్నారు.

## రూ.300కోట్ల క్లబ్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు'..

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' రోజురోజుకు కొత్త రికార్డులు సృష్టిస్తోంది. తాజాగా రూ.300కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ వీడియో విడుదల చేసింది. కొడితే 'బాక్సాఫీస్ బద్దలైపోయింది' అంటూ దీన్ని అనిల్ రావిపూడి షేర్ చేశారు.





# నన్ను కాపాడటానికి అమ్మానాన్న, భర్త ఎవరూ లేరు

## రేణూ దేశాయ్ పోస్ట్

తనను కాపాడటానికి ఎవరూ లేరని నటి రేణూ దేశాయ్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఇది వైరల్‌గా మారింది. వీధి కుక్కలను చంపేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో తనను కొందరు విమర్శిస్తున్నారని.. ఎన్ని విమర్శలు వచ్చినా తాను మాత్రం పోరాటం ఆపనని మరోసారి స్పష్టం చేశారు. కాశీలో గంగానదిలో బోటింగ్ చేస్తున్న వీడియోను రేణు పంచుకున్నారు. "నన్ను కాపాడటానికి అమ్మానాన్న, అన్నయ్య, భర్త ఎవరూ లేరు. తాజా అంశంపై నా తప్పు లేకున్నా ఎంతోమంది నన్ను విమర్శిస్తున్నారు. మీరు చేసే వ్యాఖ్యలపై తిరిగి స్పందించను. నేను నమ్మే భగవంతుడి దగ్గర మాత్రమే నా బాధను చెబుతాను. ఆయన నా ప్రార్థనలు వింటాడన్న నమ్మకం నాకు ఉంది. నేను తరచూ కాశీకి ఎందుకు వెళ్తానో మీకు ఇప్పుడు అర్థమై ఉంటుంది.." అని అన్నారు. ఇక వీధి కుక్కలను చంపడంపై తన పోరాటం గురించి కూడా రేణు ఈ పోస్ట్‌లో రాసుకొచ్చారు. "నేనెప్పుడూ నా వ్యక్తిగత హక్కుల కోసం పోరాడలేదు. కానీ, వీధి కుక్కల విషయంలో ఈ పోరాటం ఆపను. కొన్ని కుక్కలు చేసిన తప్పు వల్ల వందల సంఖ్యలో వాటిని చంపాలనే నిర్ణయం సరైనది కాదు. ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకునే వరకూ పోరాడుతూనే ఉంటాను" అని స్పష్టం చేశారు. ఇక ఈ అంశంపై రేణు ప్రెస్‌మీట్ అనంతరం ఆమె పొలిటికల్ పార్టీలో చేరనున్నారని వచ్చిన వార్తలపై కూడా స్పష్టతనిచ్చారు. తనకు అలాంటి ఉద్దేశం లేదన్నారు.



# దృశ్యం-3 కోసం వెంకటేశ్ బిజీ

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'మన శంకరవర ప్రసాద్‌గారు' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పంచుతున్న సంగతి తెలిసిందే. ఇక ఆయన సోలో హీరోగా చేస్తున్న సినిమా 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కానీ, దీని తర్వాత వెంకీ చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా వెల్లడించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై నిర్మాత సురేశ్‌బాబు నుంచి స్పష్టత వచ్చింది. త్రివిక్రమ్ సినిమా పూర్తయిన వెంటనే వెంకటేశ్ 'దృశ్యం 3' కోసం రంగంలోకి దిగనున్నట్లు వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాని హిందీ 'దృశ్యం 3'తో పాటుగా అక్టోబరులో విడుదల చేసే అవకాశముందన్నారు. ఇక ఇప్పటికే 'దృశ్యం 3' మలయాళ వెర్షన్ చిత్రీకరణ పూర్తి చేసుకోగా.. అది ఏప్రిల్‌లో విడుదల కానుంది.

# విజయ్ సేతుపతితో మణిరత్నం సినిమా

## హీరోయిన్‌గా సాయిపల్లవి ఖరారు

తనదైన నటనతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న తమిళ నటుడు విజయ్ సేతుపతి వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన సూపర్ స్టార్ రజనీకాంత్ తో జైలర్ 2 తో పాటు టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ డైరెక్షన్ లో స్లమ్ డాగ్ అనే సినిమా అలాగే మరికొన్ని చిత్రాల్లో నటిస్తున్నారు. ఇదిలా ఉండగా విజయ్ సేతుపతి నెక్స్ సినిమాపై కోలీవుడ్ లో ఒక ఆసక్తికర చర్చ జరుగుతుంది. తాజా సమాచారం ప్రకారం, విజయ్ సేతుపతి ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ఓ సినిమాలో నటించనున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కథను మణిరత్నం తొలుత సిలంబరాసన్ టీఆర్ శింబు కోసం రాసుకున్నారట. అయితే కొన్ని కారణాల వల్ల శింబు ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదట. దీంతో అదే కథకు విజయ్ సేతుపతిని హీరోగా ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతికి జోడీగా సాయి పల్లవి నటించనున్నారు. సహజమైన నటనకు పేరు తెచ్చుకున్న సాయి పల్లవి, సుప్రసిద్ధ దర్శకులు మణిరత్నం డైరెక్షన్, విజయ్ సేతుపతి లాంటి పవర్‌ఫుల్ నటుడు కలిసి చేసే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉంటాయనడంలో సందేహం లేదు. ఈ చిత్రం సేతుపతి కెరీర్ లో ఓ ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# శర్వానంద్‌కు కలసి వచ్చిన బాలయ్య సెంటిమెంట్



టాలీవుడ్‌లో కొన్ని చిత్రాలకు సంబంధించిన విశేషాలు భలే ఆసక్తిక రంగా మారుతుంటాయి. అలాంటి సంఘటన ఒకటి హీరో శర్వానం ద్ నటించిన నారి నారి నడుమ మురారి సినిమాకు జరిగింది. శర్వా హీరోగా రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో అనిల్ సుంకర నిర్మించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి సూపర్ హిట్ గా నిలి చింది. ఫెస్టివల్ సీజన్‌లో వచ్చిన చిత్రాల్లో చిన్న సినిమాగా వచ్చి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతూ బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బ స్టర్‌గా మారింది. ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో చర్చనీయాం శంగా మారింది. దాదాపు 36 ఏళ్ల క్రితం నందమూరి బాలకృష్ణ హీరోగా, ఏ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో 'నారి నారి నడుమ మురారి' అనే సినిమా విడుదలై అప్పట్లో సూపర్ హిట్‌గా నిలిచింది. అందుకే అదే టైటిల్‌ను శర్వానంద్ సినిమా కోసం ఫిక్స్ చేయగానే, అది బాలకృష్ణ సినిమా టైటిల్ కదా అని ఆయన అనుమతి తీసుకో వాలని శర్వానంద్ స్వయంగా బాలకృష్ణకు ఫోన్ చేసి విషయం వివరించగా, ఈ విషయం నాకెందుకు చెప్తున్నావు, నిరభ్యంతరంగా టైటిల్ పెట్టుకో అంటూ బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అంతేకాదు, టైటిల్ పెట్టుకోమని చెప్పడమే కాకుండా సినిమా షూటింగ్‌కు, టైటిల్ రివీల్ కు ముహూర్తం కూడా బాలకృష్ణ ఫిక్స్ చేశారట. ఇక భారీ సినిమాల మధ్య పోటీగా రిలీజ్ అయినా నారి నారి నడుమ మురారి శర్వా కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచి ఇటు నిర్మాతలకు అటు డిస్ట్రిబ్యూటర్స్ కు భారీ లాభాలు తెచ్చిపెడుతోంది. ఈ విషయాన్నీ బాలయ్యకు చెప్పేందుకు శర్వానంద్ మరోసారి కాల్ చేయగా 'నా పేరు కాపాడావు? సినిమా సూపర్ హిట్ అయిందని తెలిసింది. ఇలానే రాబోయే రోజుల్లో మరిన్ని మంచి సినిమాలు చేయాలి' అంటూ శర్వానంద్‌ను దీవించారట బాలయ్య. ఆ సంతోషాన్ని తన ఫ్రెండ్స్ తో షేర్ చేసుకుంటూ ఇక నుంచి నా సినిమాలన్నింటికీ బాలయ్యతోనే ముహూర్తం పెట్టించుకుంటాను అని అన్నారట. మొత్తానికి, బాలయ్య టైటిల్ తో ఆయన పెట్టిన ముహూర్తంతో శర్వానంద్‌కు భారీ హిట్ అందుకున్నాడు.

# అల్లరి నరేష్ తాత మృతి..

టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ ఇంటవిషాదం నెలకొంది గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తాత ఈదర వెంకట్రావు(90) కన్నుమూశారు.. వెంకట్రావుకు భార్య ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్దకొడుకు దర్శకుడు ఇవివీ సత్యనారాయణ అల్లరి నరేష్ తండ్రి 2011లో మరణించిన సంగతి తెలిసిందే. కాగా వెంకట్రావు భౌతిక గాయానికి ఇవాళ సాయంత్రం నిడదవోలులో అంత్యక్రియలు జరగనున్నాయి.





Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com